# కమనీయం.. రామయ్య కళ్యాణం





16లో..

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త



బుధవారం 01, ఫిబ్రవరి 2023 16 పేజీలు

# వరద సాక్షిగా.. వంచన

- రూ.7 కోట్లకు పైగా అప్పులు తెచ్చిన తహసీల్దార్‌లు
- జీఓ ఇచ్చి నగదు జమచేయని ప్రభుత్వం
- ట్రెజరీలో నిలిచిపోయిన బిల్లులు
- ఉప్పు.. పప్పులకూ వ్యాపారుల నుంచి అప్పులు
- భోజనాల డబ్బులు కూడా అందక హోటళ్ల గగ్గోలు
- అప్పులు తీర్చలేక మొహం చాటేస్తున్న అధికారులు
- బదిలీలు జరిగితే ఆత్మహత్యలే అంటున్న బాధితులు





**సర్కారును నమ్మి నట్టేట మునిగిన అధికారులు**

భద్రాచలం, ప్రభాతవార్త :
కనీవిని ఎరుగని రీతిలో జూలై 2022లో గోదావరి ఉగ్రరూపానికి గురైన భద్రాచలం డివిజన్ ఆ కష్టాల నుండి నేటికీ తేరుకోలేదు. సుమారు రెండు నెలల పైబడి వరదలతో అతలాకుతలమైన భద్రాచలం డివిజన్‌లో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాలలో 79 గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయి. ఈ ఉపద్రవాన్ని ఎదుర్కోవడంలో డివిజన్‌లోని అధికారులు ప్రాణాలొడ్డి శక్తివంచన మేరకు పనిచేశారు. రేపు ఏమి జరుగుతుందో ఆలోచించకుండా ముంపు బాధితులను ఆదుకోవడమే ధ్యేయంగా వెనుకా.. ముందు ఆలోచించకుండా మండలాలలో ఉన్న వ్యాపారస్తులను, పారిశ్రామిక వేత్తలను, ధనికులను, సామాజిక వేత్తలను ఎవరు అందుబాటులో ఉంటే వారితో అత్యవసర సేవలకు సంబంధించిన నిధులు విడుదల కాగానే చెల్లిస్తామని అప్పులు చేసి మరీ వరద సహాయక చర్యల్లో ఖర్చు చేశారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా 15,465 కుటుంబాలు పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. అట్టి నిర్వాసితులకు తహసిల్దార్‌ల ఆధ్వర్యంలో హోటల్స్ నుండి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం సరఫరా చేశారు. అదేవిధంగా మండలాల్లో ఉన్న ప్రతి



2లో..



16లో...

## పోడు భూములకు పట్టాల జారీకి చర్యలు

సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్






2లో...

## ఐటీసీ పీఎస్‌పీడీ విధానాలపై గిరిజన రైతుల ఆవేదన

-ఐటీసీ గుత్తేదారులతో గిరిజనులపై మానసిక ఒత్తిడి

-భూమి కోల్పోయిన వారికి నిబంధనల ప్రకారం న్యాయం చేయాలి

-గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై ఐటిడిఏ పీవో తక్షణమే స్పందించాలి



16లో..

## ఆయిల్‌ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు అవగాహనా కార్యక్రమాలు

కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

## ఏసీబీకి పట్టుబడిన ఏదులాపురం పంచాయతీ కార్యదర్శి

2లో..

# వరద సాక్షిగా వంచన

(మొదటి పేజీ తరువాయి..)

తహసిల్దార్ ఇదే విధంగా పునరావాస కేంద్రాలకు అందజేశారు. వరద ముంపు ముంచుకొస్తున్న సమయంలో రాత్రుళ్ళు .. పగలు తేడా లేకుండా దొరికినది దొరికినట్లుగా వాహనాలను మాట్లాడి పునరావాస కేంద్రాలకు నిర్వాసితులను తరలించారు. పునరావాస కేంద్రాలను సందర్శించిన ప్రతిపక్ష .. అధికార పక్ష .. నాయకులతో పాటు ప్రజాసంఘాల నాయకులు, ఆదేశించినా ప్రతి వసతిని కల్పించడం కోసం దొరికిన చోటల్లా అప్పులు చేసి కోరికలు తీర్చారు. సివిల్‌సప్లై అధికారులు ఆఘమేఘాలపై నిత్యావసర వస్తువులు తరలించడానికి వాహనాలను, నిత్యావసర సరుకులు లోడింగ్, అన్‌లోడింగ్ కొరకు హమాలీలను ఏర్పాటు చేసి ఏ రోజుకు ఆ రోజు వారికి నగదు చెల్లిస్తూ వచ్చారు. వరద ముంపు ప్రాంతాలలో ప్రత్యేక జనరేటర్‌లను, మోటార్‌లను ఏర్పాటు చేసి ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా గోదావరి ఉగ్రరూపాన్ని ఎదుర్కొన్న ఘనత భద్రాద్రి డివిజన్‌లో పనిచేసిన అధికారులకే చెందుతుంది. గోదావరి మొదలు నుండి వరదల అనంతరం సహాయక చర్యలు అందించే వరకు నిద్రాహారాలు మాని పనిచేశారు. చివరికి కొంతమంది అధికారులు అనారోగ్యం పాలై ఆసుపత్రుల పాలయ్యారు. ఇంతటి ఉపద్రవాన్ని ఎదుర్కోవడంలో శక్తివంచన లేకుండా పనిచేయడంలో అధికారులతో పాటు నిమగ్నమైన జిల్లా మంత్రి, కలెక్టర్, ఎస్పీలను స్వాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి అభినందనలతో ముంచెత్తారు. వాస్తవానికి చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో 71.3 అడుగుల గోదావరి నీటి మట్టంతో భద్రాచలం డివిజన్‌నే ఒక ద్వీపకల్పంలా మార్చి ప్రవహించిన ఎక్కడా ఎటువంటి ప్రాణనష్టం కలగకుండా పనిచేశారంటే అది కింది స్థాయి నుండి పై స్థాయి వరకు అధికారుల పనితీరుకు నిలువెత్తు నిదర్శనం.

**-మనోధైర్యం కోల్పోతున్న గోదావరి ముంపు ప్రాంత అధికారులు**

గత సంవత్సరం జూన్ నెలలో సంభవించిన వరదలలో పునరావాస కేంద్రాలకు, పారిశుద్ధ్యానికి, నిత్యావసరాలకు, రోడ్డు రవాణాకు, ఆరోగ్య పరిరక్షణకు, మరమ్మత్తులకు, జిల్లా యంత్రాంగం ఇంధన వాడకానికి జనరేటర్ సెట్లు, మోటార్లు, టార్చిలైట్లు, మెగా ఫోన్ల కొనుగోళ్ళు మొదలగు వివిధ రకాల పనుల నిర్వహణకు వెనుక .. ముందు .. చూడకుండా దొరికిన దగ్గరల్లా అప్పులు చేస్తూ, వ్యాపారస్తులను ఈ అప్పుల్లో భాగస్వామ్యం చేస్తూ ఖర్చు పెట్టారు. ఇట్టి ఖర్చులు నివేదికలు వరద సహాయక నిధులు వచ్చిన అనంతరం చెల్లిస్తామని తెలియజేశారు. వరదల అనంతరం డివిజన్ వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి పెట్టిన ఖర్చులను పరిశీలించడానికి ఒక కమిటీని నియమించారు. కమిటీ పరిశీలించిన అనంతరం డివిజన్ వ్యాప్తంగా సుమారు రూ.913.25 లక్షల నిధులు ఖర్చు పెట్టినట్లు నివేదికలు తయారు చేశారు. ఇట్టి నిధుల నుండి కేవలం రూ.130.00 లక్షలు మాత్రమే వరద అత్యవసర సహాయక ఖాతా నందు జమ అయ్యాయని సమాచారం. అయితే వీటిలో రూ.27లక్షల మిగిలి ఉన్నట్లు తెలియవచ్చింది. ఇంకా సుమారు రూ.811.25 లక్షల నిధులను విడుదల చేస్తూ సహజ ఉత్పత్తుల కారణంగా ఉపశమనం (వరదలు మరియు తుఫాన్‌లు) విభాగం 2245,ఇతర ఖర్చులు విభాగం 800 వంటి చలానాల ద్వారా నిధులు విడుదల చేస్తున్నట్లు 19.10.2022వ తేదీన రెవెన్యూ (డిజిష్టర్ మేనేజ్‌మెంట్ -1) శాఖ ద్వారా జీవో ఆర్‌టీ నెంబర్ 35ను ప్రభుత్వం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు విడుదల చేసింది. నాటి నుండి నేటి వరకు డివిజన్ వ్యాప్తంగా ఖర్చు పెట్టిన నిధులకు జీవో మాత్రమే విడుదల అయ్యింది కానీ ఒక్క రూపాయి కూడా ట్రెజరరీ కార్యాలయంలో జమ కాకపోవడంతో అసలు సమస్య అధికారులకు ఇక్కడ మొదలైంది. అధికారులను నమ్మి వెనుక ముందు ఆలోచించకుండా గోదావరి అత్యవసర నిధుల నుండి వారి రోజుల్లో నిధులు విడుదల అవుతాయనే నమ్మకంతో స్థానిక తహసిల్దార్లు, పంచాయతీ కార్యదరిలను, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, దగ్గరుండి ఉపద్రవాన్ని ఎదుర్కొంటున్న సమర్థవంతంగా అధికారులతో పనిచేయిస్తూ తాము నిమగ్నమై పనిచేసిన జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను, జిల్లా కలెక్టర్‌ను నమ్మి లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టామని వ్యాపారస్తులు కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతుంటే స్థానిక అధికారులు ఏం సమాధానం తెలియక కార్యాలయాల్లో ఉండి మొఖం చాటేస్తున్న పరిస్థితి దాపురించింది.

**-క్షణం క్షణం .. భయం భయంగా ఉద్యోగాలు నిర్వహణ**

భద్రాచలం డివిజన్‌లో వరదల సహాయక చర్యల కోసం ఖర్చు పెట్టిన నిధులను విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్రెజరీకి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం ట్రెజరీ హెడ్ ఆఫ్ ద అకౌంట్ 2245028002580500503 ఎన్‌వీఎన్ అనే ఖాతా ద్వారా సుమారు రూ.7.83కోట్లను విడుదల చేస్తున్నట్లు ట్రెజరీకి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కానీ ట్రెజరీ నందు తహసిల్దార్‌కు ఇచ్చిన టోకెన్‌ల ద్వారా నిధులు డ్రా చేయడానికి ప్రయత్నించగా అక్టోబర్ నెల 2022 నుండి నేటి వరకు వెయిటింగ్ ఫర్ అప్రూవల్ అనే ఆప్షన్‌ను చూపిస్తుందే తప్ప ఒక్క రూపాయి నిధులు విడుదల కాకపోవడంతో అసలు నిధులు విడుదల అవుతాయా ... లేదా ..అనే అనుమానంతో వారిని నమ్మి ఇచ్చిన వారికి ఏమి సమాధానం చెప్పాలి .. తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలి అని క్షణం క్షణం భయంతో కాలం వెళ్ళదీస్తున్నారు. దేవుడా ఇంకెప్పుడూ గోదావరి ముంపు మండలాల్లో ఉద్యోగాలు చేసే పరిస్థితి మాకు కల్పించవద్దని దేవుడికి వేడుకుంటున్నారు. తహసిల్దార్‌లు భద్రాచలం .. సుమారు రూ.76లక్షలు, దుమ్ముగూడెం సుమారు రూ.38లక్షలు, చర్ల సుమారు రూ.61లక్షలు, బూర్గంపహాడ్ సుమారు రూ.60లక్షలు, అశ్వాపురం సుమారు రూ.20లక్షలు, పినపాక సుమారు రూ.8లక్షలు నిధులను ఖర్చు చేయగా భద్రాచలం గ్రామపంచాయతీ నుండి కార్యదర్శి సుమారు రూ.1.11కోట్లు, సారపాక గ్రామపంచాయతీ కార్యదర్శి సుమారు రూ.93లక్షలు, బూర్గంపహాడ్ కార్యదర్శి రూ.40లక్షలు, ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ సుమారు రూ.6.5లక్షలు, డీడబ్ల్యూవో సుమారు రూ.5లక్షలు, భద్రాచలం సబ్ కలెక్టర్ సుమారు రూ.17లక్షలు, జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సుమారు రూ.14లక్షలు, కందిపప్పు సరఫరాకు కలెక్టర్ కార్యాలయం నుండి సుమారు రూ.70.5లక్షలు, జిల్లా పౌరసరఫరాల శాఖ నుంచి సుమారు రూ.1.63 కోట్లు విడుదల మొత్తంగా సుమారు రూ.7.83 కోట్లు విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. తలకు మించి ఇంతటి భారీ స్థాయిలో నిధులు తెచ్చిపెట్టిన అధికారులకు క్షణం .. క్షణం భయంతో ఆందోళన చెందుతున్నారు. నిధులు విడుదలలో జాప్యం కావడంతో అప్పు ఇచ్చిన వారు అధికారులపై నమ్మకం కోల్పోయి ఆగ్రహం వ్యక్తం చేసే స్థాయిలో పరిస్థితులు చేరుకున్నాయి. అధికారులు బదిలీపై వెళ్తే మా డబ్బులకు సమాధానం ఎవరూ చెప్తారని వ్యాపారస్తులు నిలదీస్తున్నారు. ఇటీవల తహసిల్దార్‌ల బదిలీలలో అశ్వాపురం తహసిల్దార్ సురేష్‌కుమార్‌ను బదిలీ చేశారు. అక్కడ వరద సహాయక చర్యల్లో తహసిల్దార్ మాటపై అప్పు ఇచ్చిన వ్యాపారస్తులు మా నగదుకు ఎవరూ సమాధానం చెప్తారని ఆందోళనకు దిగినట్లు సమాచారం.

**-కాపాడతారా ... ముంచేస్తారా ...అంటూ వ్యాపారస్తుల ఆందోళన**

వరద సహాయక చర్యల్లో భాగంగా డివిజన్, జిల్లా అధికారులను, ప్రభుత్వ పనితీరును నమ్మి అప్పులు పెట్టిన మమ్మల్ని కాపాడతారా .. ముంచేస్తారా అని వ్యాపారస్తులు ఆందోళనకు గురవుతున్నారు. మానవత్వంతో కష్టాల్లో ఉన్న వారికి ఆదుకోవడం మన బాధ్యత అని, మీరు పెట్టే పెట్టుబడికి నాది పూజీ అని అధికారులు నమ్మపలికితే నమ్మి లక్షలాది రూపాయలు పెట్టామని, నేడు మా పరిస్థితి ఏంటి అని అడిగితే రేపు .. మాపు అంటూ కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిప్పుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా మంత్రి, కలెక్టర్ మా ధీన పరిస్థితిని గుర్తించి వెంటనే నిధులను విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుని మా కుటుంబాలను ఆదుకోవాలని, లేని పక్షంలో ఆత్మహత్యలే శరణ్యం అని ఆవేదన చెందుతున్నారు. స్థానిక అధికారులను గట్టిగా నిలదీస్తే ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాలేదు .. మేమే .. మా ఇంటి నుండి వేలాది రూపాయలు తెచ్చి పెట్టాము .. మా పరిస్థితి ఎవరికి చెప్పుకోవాలి .. మీ డబ్బులు మేము వాడుకోలేదు .. ప్రభుత్వం విడుదల చేసే వరకు ఆగాల్సిందే అని సమాధానం చెప్తున్నారని, తీసుకునేటప్పుడు అత్యవసర నిధులు వెంటనే విడుదల అవుతాయని చెపితే అప్పు చేసి మరీ పెట్టామని, అప్పుల వాళ్ళు ఇంటి ముందుకు వచ్చి గొడవలు చేస్తుంటే ఏమి చేయాలో తెలియక మానవ మర్యాదలు పోగొట్టుకుని దొంగల్ల బ్రతుకుతున్నామని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-పంట నష్టం అంచనా వేశారు .. గాలికి వదిలేసినట్లేనా ..?**

గోదావరి ఉగ్రరూపంలో గ్రామాలు, గ్రామాలు అతలాకుతలం అవ్వడమే కాకుండా వందలాది ఎకరాలు పంట నష్టం జరిగింది. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా 99 గ్రామాల్లో 10,830 ఎకరాలలో పంటలు ముంపుకు గురై 5047 మంది రైతులు నిరాశ్రయులయ్యారు. వరదల అనంతరం పంట నష్టం అంచనా వేయడానికి రాష్ట్ర స్థాయి అధికారుల బృందం వచ్చి సర్వే చేసి రూ.584.88లక్షల పంట నష్టం వాటిల్లినట్లు తేల్చారు. అంతేకాకుండా బూర్గంపహాడ్, అశ్వాపురం మండలాల్లో హార్టికల్చర్‌కు సంబంధించి 35 హెక్టార్‌లలో రూ.40.50లక్షల నష్టం వాటిల్లినట్లు నివేదికలు తయారు చేశారు. ఇది జరిగి సుమారు 8 నెలలు కావస్తున్నా నేటికి వాటి గురించి కనీసం చర్చకు వచ్చిన దాఖలాలు కూడా లేవు దీనిపై వ్యవసాయ శాఖ అధికారులను ప్రభాతవార్త వివరణ కోరగా అట్టి దాఖలాలు ఏమి కనిపించడం లేదని విడుదల కావడం కష్టమేనని చెప్పడం హాస్యాస్పదం.

# కమలాపూర్‌లో కేటీఆర్‌కు నిరసన శగ

## కేటీఆర్ గోబ్యాక్ అంటూ ఎన్ఎస్‌యూఐ నేతల నినాదాలు

## విద్యార్థులపై బిఆర్ఎస్ నేతల దాడి... కేటీఆర్ పర్యటనలో ఉద్రిక్తత

ప్రభాతవార్తప్రతినిధి, హన్మకొండ/కమలాపూర్: హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం శంకుస్థాపనలకు మంగళవారం మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ మంగళవారం ప్రత్యేక విమానంలో కమలాపూర్ మండలం గూడూరుకు చేరుకున్న సందర్భంగా విద్యార్థుల సమస్యలు కేటీఆర్‌కు విన్నవించడానికి ఎన్ఎస్‌యూఐ విద్యార్థి నేతలు ప్రయత్నించగా టిఆర్ఎస్ నేతలు, పోలీసులు వారిని అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. సుమారు 20మంది ఎన్ఎస్‌యూఐ నేతలు కేటీఆర్‌ఎస్ కాన్వాయి వద్దకు దూసుకు రావడం, కేటీఆర్ గో బ్యాక్ అని నినాదాలు చేయడంతో టిఆర్ఎస్ పార్టీ నేతలు, విద్యార్థులపై తీవ్రంగా విరుచుకుపడి దాడి చేయడంతో పలువురు విద్యార్థులు గాయపడ్డారు. కాగా కాన్వాయి అడ్డంగా దూసుకు వస్తున్న ఎన్ఎస్‌యూఐ విద్యార్థులను నేతలను కాన్వాయి ముందు నుంచి తప్పించేందుకు పోలీసులు విద్యార్థులను పక్కకు తోయడంతో పోలీసులకు, ఎన్ఎస్‌యూఐ నేతలకు వాగ్వివాదం జరిగింది. కాగా బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అత్యుత్సాహం చూపుతూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పిడిగుద్దులు కురిపించారు. విచక్షణ రహితంగా దాడి చేయడంతో ఐదుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైనట్లు తెలుస్తుంది. కాగా విద్యార్థుల సమస్యలను కేటీఆర్‌కు విన్నవించడానికి వస్తే బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు గుండాల్లా ప్రవర్తించి తీవ్రంగా కొట్టారని ఎన్ఎస్‌యూఐ రాష్ట్రఅధ్యక్షుడు వెంకట్ దాడిని తీవ్రంగా ఖండించారు.








# ఏసీబీకి పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

రూరల్ మండల పరిధిలోని ఏదులాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్‌డీ పాషను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఓ వ్యక్తి నుంచి ఇంటి అనుమతి కోసం మంగళవారం రూ.6వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అభివృద్ధిలో 'రోల్ మోడల్ ' గా సత్తుపల్లి మున్సిపాలిటి

**- కార్పొరేషన్‌ను తలపించే విధంగా మున్సిపాలిటీ అభివృద్ధి**
**-సత్తుపల్లికి తలమానికం 'నూతన మున్సిపాలిటీకార్యాలయం'**
**- మూడేళ్ళలో రూ. 35 కోట్లతో అభివృద్ధి పనులు**





**సత్తుపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే సత్తుపల్లి మున్సిపాలిటీని అభివృద్ధిలో 'రోల్ మోడల్' గా తీర్చి దిద్దేందుక స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ, సహకారాలతో యువ నాయకుడు,



మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ నడుం బిగించారు. మున్సిపల్ చైర్మన్‌గా మహేష్ పధవి చేపట్టి మూడు సంవత్సరాలు ద్విగ్విజయంగా పూర్తి చేశారు. ఈ మూడేళ్ల కాలంలోనేరూ.35 కోట్లతో మున్సిపాలిలోని అన్ని వార్డులలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైన్స్, వివిధ రకాల అభివృద్ధి పనులు చేసి ఓ ప్రత్యేక గుర్తింపు పొందారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మున్సిపాలటీలోని వివిధ వార్డులలో నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారికి అవసరమైన పనులు చేపడుతూ ప్రజా నాయకుడిగా అన్ని వర్గాల ప్రజలలో తనదైన శైలిలో చెరగని ముద్ర వేసుకున్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ,సహకారాలతో సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో రాష్ట్రంలో నే అగ్రగామిగా నిలపాలని చైర్మన్ మహేష్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు.మున్సిపల్, ఐటీశాఖ మాత్యులు కేటీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ, సహకారాలతో కోట్లాది రూపాల నిధులతో అభివృద్ధిలలో కార్పొరేషన్‌ను మించి మున్సిపాలిటీని మహేష్ తీర్చి దిద్దారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని యువనాయకుడు, చైర్మన్ పధవిని చేపట్టిన దగ్గరి నుంచి పట్టణంలో డివైడర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు రంగు రంగురంగులతో సెంట్రల్ లైటింగ్ మరియు సత్తుపల్లికే తలమానికంగా ఉండే విధంగా నూతన మున్సిపాలిటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆవరణలో 100 అడుగుల ఎత్తులో జాతీయ జెండా ఏర్పాటుమరియు నాలుగు చిహ్నాల అశోక చక్రం, కార్యాలయం పక్కనే వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌తో పాటు పట్టణంలో ఐలవ్‌యు సత్తుపల్లి అని ఎంట్రన్స్‌లో నేమ్ బోర్డును ఏర్పాటు చేసి ఈ మున్సిపాలిటీని అబివృద్ధి చేస్తూ ఓ రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు మహేష్ శక్తి వంచన లేకుండా కృషి చేశారు. అభివృద్ధి పనులు శాశ్వతంగా పదుగురికి గుర్తుండి పోయేలా యువ చైర్మన్



కంకణం కట్టుకున్నారు.

రూ. 35 కోట్లతో చేసిన అభివృద్ధి పనులు : మున్సిపల్ చైర్మన్‌గా మహేష్ బాధ్యతలు చేపట్టిన దగ్గరి నుండి స్థానిక ఎమ్మెల్యే సహాయ, సహకారాలతో పురపాలక మంత్రి కేటీఆర్ అడిగిన వెంటనే రూ. 35 కోట్లు విడుదల చేయడం జరిగింది. అట్టి నిధులైన రూ. 3 కోట్లతో (బీఆర్‌జీఎఫ్, బిపిఎస్ అండ్ ఎల్ ఆర్ఎస్, పియుఎఫ్ఐడిసి) , రూ. 4 కోట్లతో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు, రూ. 1 కోటి రూపాయలతో పట్టణ ఎంట్రన్స్‌లో వైకుంఠదామం నిర్మాణం, మున్సిపాలిటీకి దీర్ఘకాలిక సమస్య అయిన డంపింగ్ యార్డు ఏర్పాటు నిమిత్తం కొమ్మేపల్లిలో రూ. 1 కోటి 17 లక్షలతో స్థలం కొనుగోలు, మున్సిపాలిటీ ఆవరణలో రూ. 12 లక్షలతో 100 అడుగుల జాతీయ ఏర్పాటు, రూ. 9లక్షలతో కార్యాలయం ఎదురుగా జాతీయ చిహ్నం ఏర్పాటు, వేంసూరు రోడ్డులోని అర్బన్ పార్కులో రూ. 7 లక్షలతో సోలార్ సిస్టం లైటింగ్, రూ. 3 లక్షలతో బేంచీల ఏర్పాటు, పట్టణంలో 23 వార్డులలో రూ. 22. 62 కోట్లతో సీసీ రోడ్లు, మరియు డ్రైన్స్ నిర్మాణ పనులు, రూ. 15 లక్షలతో వాల్ పేయింట్లు, పారిశుధ్య నిర్వహణ కోసం రూ. 1 కోటి 83 లక్షలు వెచ్చించి వాహనాల కొనుగోలు, రూ. 20 లక్షలతో డీఆర్‌సిసి సెంటర్ మురియు వర్మి కంపోస్ట్ షెడ్ ఏర్పాటు చేయడ జరిగింది.

**రానున్న రెండేళ్ళలో చేపట్టనున్న పనులు :** మున్సిపాలిటీలో ఈ మూడేళ్ల కాలంలో ప్రజా అవసరాలు మరియు సంక్షేమ పథకాలు 70 శాతం పూర్తి చేయడం జరిగిందని మిగిలిన 30 శాతం పనులు సీఎం కేసీఆర్ ఖమ్మం వచ్చిన సందర్భంగా రూ. 30 కోట్లు అభివృద్ధి పనులకు విడుదల చేశారని, అ ట్టి నిధులతో రానున్న రెండేళ్ల కాలంలో మిగిలిన 30 శాతం పనులు పూర్తి చేస్తామని సోమవారం ప్రభాత వార్తకు చెప్పారు. నూతనంగా మంజూరైన 26.50 కోట్లు టెండర్ దశలో ఉన్న పనులు సకాలంలో పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృషితో మంజూరు చేయించిన రూ. 36 కోట్లు పట్టణంలోని వివిధ అభివృద్ధి పనులకు, సామూహిక అభివృద్ధి పనులు చేపట్టడానికి గాను ప్రజలకు అందుబాటులో ఉండి ఎమ్మెల్యే సహాయ, సహకారాలతో పాలకవర్గం కృషి, మున్సిపల్ సిబ్బంది సహాయ, సహకారాలతో మున్సిపాలిటీని అభివృద్ధిలో సుందరంగా తీర్చి దిద్దుతానని చైర్మన్ మహేష్ చెప్పారు.

# పేదింటి ఆడబిడ్డలకు సిఎం కెసిఆర్ పెద్దన్న

**కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్‌లతో గొప్పగా పెళ్లిలు**
**రైతుల శ్రేయస్సుకోసం రూ.50వేల కోట్లు**
**అభివృద్ధి,సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శం**
**ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ**





**కామేపల్లి, ప్రభాతవార్త:** అభివృద్ధి,సంక్షేమంలో యావత్ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియహరిసింగ్‌నాయక్, ఎంపిపి బానోత్ సునీతరాందాస్,రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు ఆంతోటి అచ్చయ్య,సొసైటీ చైర్మెన్లు ధనియాకుల హనుమంతరావు,తీర్ధాల చిదంబరరావు అన్నారు.కామేపల్లి రైతు వేదికలో 68 మంది కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ లబ్దిదారులకు రూ.6807888 చెక్కులను ఎమ్మెల్యే హరిప్రియ మంగళవారం పంపిణీ చేశారు.అనంతరం తాహశీల్దార్ కోట రవికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు సిఎం కెసిఆర్ పెద్దన్న అన్నారు.కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్‌లతో పేద ఆడబిడ్డల పెళ్లిలు కూడా గొప్పగా జరుగుతున్నాయని అన్నారు.బడుగు బలహీన వార్గల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.సీసీ, బిటీ రోడ్లను పూర్తిస్థాయిలో నిర్మించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు.రైతులకు ఆర్ధిక సహాయం కోసం సంవత్సరానికి ఎకరానికి రూ.10వేలు అందిస్తుందని,వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ చేసి ఆదుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోట రవికుమార్,ఎంపిడివో పివిఎస్ఎన్ గుప్తా,సర్పంచ్ అజ్మీరా రాందాసునాయక్, ఎంపిటిసిలు గుగులోత్ గబ్రునాయక్ ,సునీత,కొత్తలింగాల ఆలయ కమిటి చైర్మెన్ మల్లెంపాటి శ్రీనివాసరావు,ఆర్ఐలు ఆలీ అక్బర్, మౌనిక,సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్దిదారులు, బిఆర్ఎస్ నాయకులు వడియాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలయ్యే వరకు బదిలీలు చేపట్టొద్దు

**చిట్యాల రూరల్, జనవరి 31 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 3వ తేదీ నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో ఉపాధ్యాయుల బదిలీలు చేపడితే విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందని మధుయాష్కి యువసేన రాష్ట్ర కన్వీనర్ బత్తుల మల్లేష్‌గౌడ్ అన్నారు. పరీక్షలు పూర్తయ్యేంత వరకు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు వేసవి కాలంలో చేయాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకుని వృద్ధురాలు మృతి

**పెనుబల్లి, జనవరి 31, ప్రభాతవార్త** ఉరి వేసుకుని వృద్దురాలు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గంగదేవిపాడు గ్రామానికి చెందిన భారతి రాధమ్మ (70) కుమారుడు ఇటీవలే మృతిచెందాడు. తన కోడలు తన భర్త చనిపోవడంతో పుట్టింటికి వెళ్ళిపోయింది. ఇంట్లో ఒంటరైన రాధమ్మ మనస్థాపానికి గురై మంగళవారం తన ఇంటి ఆవరణలోని చెట్టుకు ఉరివేసుకుని మృతిచెందింది. స్థానికుల సమాచారంతో వియం. బంజర్ పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే సండ్ర పరామర్శలు



**తల్లాడ, జనవరి 31, ప్రభాతవార్త** తల్లాడకు చెందిన ప్రముఖ వ్యాపారి దారా విష్ణుమోహన్‌రావు మాతృమూర్తి దారా సుబ్బమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆమె చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే తల్లాడకు చెందిన నరాల కృష్ణారెడ్డి ఇటీవల గుండె సంబంధిత ఆపరేషన్ చేసుకోగా వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీను, జట్పీటీసీ దిరిశాల ప్రమీల, సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దిరిశాల దాసూరావు, దుపాటి భద్రరాజు, డి. వెంకట్‌లాల్, గుండ్ల వెంకటేశ్వర్లు, జివిఆర్, పెరిక నాగేశ్వరరావు, దారా శ్రీనివాసరావు, పాలెపు రామారావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెట్ట ఆంజనేయస్వామి ఆలయంలో 'హనుమాన్ చాలీసా'

**సత్తుపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:** స త్తుపల్లి ప ట్టణంలోని వేంసూరు రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ మెట్ట ఆంజనేయ స్వామివారి ఆలయంలో మంగళవారం వేంసూరు మండలం, కందుకూరు గ్రామానికి చెందిన శ్రీ శ్రీనివాస హనుమాన్ చాలీసా భక్త బృంధం హనుమాన్ చాలీసా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి 108 సార్లు హోనుమాన్ చాలీసా పఠించారు. భక్త బృంధం ఒగ్గు సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ నర్సమ్మ, జగ్గవరపు చంద్రకళ, సూర్యప్రకాష్‌రెడ్డిల ఆద్వర్యంలో ప్రత్యేక చాలీసా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్త బృంధానికి మెట్ట ఆంజనేయ స్వామి ఆలయ నిర్వాహకులు మాధురి మధు, మరియు కమిటీ బాధ్యులు వారికి ప్రత్యేక స్వాగతం పలికి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## నేటి నుండి ధ్వజస్థంభ ప్రతిష్ట ప్రత్యేక పూజలు

**మధిర, జనవరి 31, ప్రభాతవార్త :**



కాశీ పవిత్రత కలిగిన మధిర మృత్యుంజయ స్వామి ఆలయంలో ధ్వజస్థంభ ప్రతిష్ట ఉపాలయాల విగ్రహాల ప్రతిష్టకు సంబంధించి ప్రత్యేక పూజలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 1 నుండి ప్రతిష్ట జరుగు 5వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమాలలో వైదిక ఆగమణ శాస్త్ర పండితులు ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని ఉన్నారని ఆలయ దర్మకర్తల మండలి చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు తెలిపారు. దేవస్థానంలో ధ్వజస్తంబం స్వామివారి విగ్రహాల ప్రతిష్ట ఆదివారం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీ ఆదివారం ఉదయం 9:39నిమిషాలకు ధ్వజస్తంభ ప్రతిష్ట విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని తర్వాత చారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయంలో 5రోజుల పాటు నిర్వహించనున్న పూజా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# భక్తి శ్రద్దలతో శ్రీ సమ్మక్క సారలమ్మ చిన్న జాతర ప్రారంభం

**-మారాయిగూడెం తరాలివచ్చిన**

**చుట్టుప్రక్కల గ్రామల భక్తులు**

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఛత్తీస్‌గఢ్ సరిహద్దున ఉన్న మారాయిగూడెం గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మల చిన్న జాతర మంగళవారం ప్రారంభం అయ్యింది. గిరిజనుల ఎలావేళ్లాపు దేవతలైన సమ్మక్క సారలమ్మల దేవలయంలో చిన్న జాతర ప్రారంభం సందర్భంగా గద్దెల వద్ద





పూజలు నిర్వహించారు. మండమేలుటతో జాతరను ప్రారంభించారు. ఈనెల 31వ తేది నుండి ఫిబ్రవరి 3వ తేది వరకు అమ్మవారి చిన్న జాతరను నిర్వహించేందుకు మారాయిగూడెం జాతర కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. బుధవారం సారలమ్మ గద్దెకు తీసుకువచ్చె కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వహకులు తెలిపారు. దేవరా బాలలుగా తోడి శంతమ్మ, అచ్చమ్మలు వ్యవహరించనున్నారు. మారాయిగూడెంలో జరిగే మీని జాతరకు చుట్టూ ప్రక్కల గ్రామలకు చెందిన భక్తులే కాకుండా సమీప ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా తదితర ప్రాంతాలనుండి భక్తులు మారాయిగూడెం వచ్చి గిరిజన ఇలావేళపు దేవతలైన సమక్మ సారలమ్మను దర్శించుకుని తామ మొక్కబడులను చెల్లించుకుంటున్నారు.



# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

*భూపాలపల్లిరూరల్, జనవరి 31, ప్రభాతవార్త*



విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని భూపాలపల్లి తహసీల్దార్ ఎండి ఇక్బాల్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ నూతన సంవత్సర క్యాలండర్‌ను తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థులు శ్రద్ధతో చదివితే విజయాలు సాధిస్తారని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో నిరుద్యోగులు అన్ని రంగాల్లో ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్, నాయకులు క్యాతరాజు సతీష్, నేరేళ్ల జోసప్, వేముల శ్రీకాంత్, జడల రాజేశ్వరి, పంగ మహేందర్, బొల్లం రాజేశ్వరి, తేజస్విని, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల నిరంతర శ్రమలే విజయానికి సోపానాలు

**మంగపేట జూనియర్ కళాశాలలో విధ్యార్థులకు వీడ్కోలు**

*మంగపేట జనవరి31, ప్రభాతవార్త*

ఏరంగంలోనైనా విజయం సాదించాలంటే పట్టుదలతోపాటు నిరంతరం శ్రమించడం అలవాటుగా మార్చుకోవాలని ఎక్కటి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కళాశాలలో ప్రధమ సంవత్సరం విద్యార్ధినీ విధ్యార్థులు, ద్వితీయ సంవత్సరం విధ్యార్ధినీ విధ్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాలలో నిర్వహించిన పలు క్రీడల్లో విజేతలుగా నిలిచిన విధ్యార్ధునీ విధ్యార్థులకు ప్రిన్సిపాల్, అధ్యాపక బృధం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం వెంకటయ్య మాట్లాడుతూ ముందున్న కాలమంతా పరీక్షా కాలమని కావున పరీక్షల్లో విజయం సాదించుటకు విధ్యార్ధినీ విధ్యార్థులంతా క్రమశిక్షణా సమయ పాలనతో చక్కగా చదువుకుని పరీక్షలకు సన్నద్ధం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యాపక బృధం వై రేనుకాదేవి, ఎం సంతోష్ కుమార్, జె జ్యోతిర్మయి, ఎం లక్ష్మణ్, సీహెచ్ శైలేందర్, జీ సతీష్ కుమార్, ఎస్ అశోక్, పీ అనీల్ కుమార్, ఎం చిరంజీవి, కురుమెళ్ళ శ్యామ్‌కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# గొర్రెల మందను ఢీ కొట్టిన టిప్పర్

**-పది గొర్రెలు మృతి**

**-రూ.10లక్షల నష్టం వాటిల్లిందని కన్నీటి పర్యంతం అవుతున్న గొర్రెల కాపరి**

*ఏటూరునాగారంరూరల్, ప్రభాతవార్త :*



రోడ్డు దాటుతున్న మూగజీవాలను టిప్పర్ లారీ ఢీ కొట్టిన సంఘటన ఏటూరునాగారం, కమలాపురం గ్రామాల మధ్య ఉన్న జీడివాగు దగ్గర సంబవించింది. సంఘటన పూర్వపరాలలోకి వెళితే పప్కాపురం (రాంనగర్ గ్రామపంచాయతీ) గ్రామానికి చెందిన మనుబోతుల సత్యం రోజువారి తన దినచర్యలో భాగంగా తన గొర్రెల మందను జీడివాగు సమీప ప్రాంతానికి మేత కోసం తీసుకెళ్ళారు. ఈ క్రమంలో గొర్రెల మందను జీడివాగు వద్ద గల రోడ్డు దాటిస్తుండగా ఏటూరునాగారం వైపు నుండి మంగపేట వైపు వెలుతున్న టిఎస్ 28టీ 6288 అనే లారీ అతివేగంతో వచ్చి గొర్రెల మందపై నుండి దూసుకుని పోయింది. ఈ ఘటనలో 10 గొర్రెలు మృతి చెందినట్లు గొర్రెల కాపరి తెలియజేశారు. మృతిచెందిన గొర్రెల విలువ సుమారు లక్ష రూపాయలు వరకు ఉంటుందని, నష్టం జరిగిందని సత్యం ఆవేదన చెందుతూ కన్నీటి పర్యంతమయ్యాడు. అతివేగంగా లారీని నడిపి గొర్రెల మృతికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సమాచారం.

# సైన్స్ ఎగ్జిబిషన్‌లో భూపాలపల్లి విద్యార్థుల ప్రభంజనం

*భూపాలపల్లి, జనవరి 31, ప్రభాతవార్త*



దక్షిణ భారతదేశ సైన్స్ ఫేయిర్ 2023లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి మూడు ప్రాజెక్టులు ప్రదర్శించగా రెండు ప్రాజెక్టులకు స్పెషల్ బహుమతులు అందుకున్నారు. గివ్ ప్లాస్టిక్, టేక్ పెట్రోల్ అనే ప్రాజెక్టును ప్రదర్శించిన మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థి సోని కృష్ణ, గైడ్ టీచర్ శివకుమార్, లైఫై టెక్నాలజీ అనే ప్రాజెక్టును ప్రదర్శించిన ఆదర్శ పాఠశాల కాటారం విద్యార్థి యశ్వంత్ గైడ్ టీచర్ అంకమ్మరావులకు ప్రత్యేక బహుమతులు అభించాయి. ఈ సందర్భంగా కేరళలో నిర్వహించిన సైన్స్ ఫేయిర్‌లో విద్యార్థులకు, గైడ్ టీచర్‌లకు మెమొంటో, సర్టిఫికెట్‌లను అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా డీఈఓ రాంకుమార్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి అభినందనలు తెలిపారు.

# ఉత్తమ సమాజానికి గ్రంధాలయాలు తోడ్పడుతాయి

*భూపాలపల్లి, జనవరి 31, ప్రభాతవార్త*



ఉత్తమ సమాజానికి గ్రంధాలయాలు తోడ్పడు తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ 2023=24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గ్రంధాలయాల అభివృద్ధి పన్నుపై ఆధారపడి ఉందని, ఉత్తమ సమాజం కావాలంటే పన్ను అధికంగా వసూలు కావాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి రావల్సిన పన్నును చెల్లించాలని, జిల్లా పంచాయతి అధికారి స్పందించి చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యదర్శి టీ శ్రీలత, జిల్లా పౌరసంబంధాల, సమాచార అధికారి శ్రీధర్, జిల్లా విద్యా శాఖ నుండి శనిగరపు భద్రయ్య, జూనియర్ అసిస్టెంట్ హరీష్, గ్రంధాలయ సిబ్బంది చంద్రమౌళి పాల్గొన్నారు.

# కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలి

*భూపాలపల్లి, జనవరి 31, ప్రభాతవార్త*

కోలిండియా ఉద్యోగుల మాదిరిగా సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కార్మికులకు కూడా ఆదాయపు పన్ను యాజమాన్యం చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కేంద్రంలోని మంజూర్‌నగర్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటియుసి దేశ వ్యాప్త పిలుపులో భాగంగా ఏఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరి కొరిమి రాజ్‌కుమార్ ఆద్వర్యంలో సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను తగ్గించాలని కోరుతూ కలెక్టరేటన ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ




సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ మార్చిలో జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఆదాయం పన్ను విషయం కేంద్రంలో చర్చించి ఇన్‌కంటాక్స్ తగ్గించాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని అన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు ఇన్‌కంటాక్స్ తగ్గించి స్లాబ్ రేట్లు పెంచాలని కోరారు. కోలిండియా మాదిరిగా సింగరేణి ఉద్యోగులకు ఆదాయపు పన్ను తగ్గించాలని, అలాగే అలవెన్స్‌లపై సింగరేణి అధికారులకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ నాయకులు మాతంగి రాంచందర్, జి శ్రీనివాస్, ఎం విజేందర్, ఫిట్ సెక్రటరీలు పి శ్రీనివాస్, దోర్నాల తిరుపతి, ఎల్ శంకర్, ఎం శ్రీనివాస్, ఎన్ రమేష్, పి నారాయణ, కుదుదుల వెంకటేష్ పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట పరిశీలన



**బోనకల్, జనవరి 31, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖాధికారులు మొక్కజొన్న పంటను పరిశీలించి బ్యాక్టీరియా కాండం కుళ్ళు తెగులును గుర్తించారు. తెగులుకు సంబంధించిన యాజమాన్య పద్ధతులను గుర్తించి వివరించారు. ఈ తెగులు ఎర్విసియా క్రైసాంథిమిజియో అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాపిస్తుంది. పైరు తొలిదశలో ఈ తెగులు ఆశించడం ద్వారా కణుపుకు దగ్గరగా ఉన్న ఆకు తొడిమ, కాండం రంగును కోల్పోయి గోధుమ నుంచి నల్లని రంగుల మచ్చలు ఏర్పడి మొక్కపై భాగం నుంచి వడలిపోయి ఆకు అందుల వెంబడి ఎండిపోతుంది. తర్వాత క్రింది ఆకులకు వ్యాపించి అవి కూడా ఎండిపోతాయి. కాండం ఆకుపచ్చ నుంచి లేత పసుపు లేదాగోధుమ రంగులోకి మారి వేడి నీళ్లలో ఉడకబెట్టిన బెండ మాదిరి కనిపిస్తుంది. తెగులు సోకిన మొక్కలను దగ్గరగా చూపినట్లయితే పై భాగంలో కుళ్లినట్లు కనబడుతుంది. కాండాన్ని చీల్చి చూపినప్పుడు కనుపు దగ్గర కణజాలం మెత్తగా నీటిలో తడిచినట్లు కనిపించి కుళ్ళి ముగిరిపోయిన కోడిగుడ్లు వాసన వస్తుంది. తెగులును కలగజేసే బ్యాక్టీరియా కాండం తొలిచే పురుగు గాయాల ద్వారా లేదా ఇతర గాయాల ద్వారా కాండంలోనికి ప్రవేశిస్తుంది. యాజమాన్య పద్ధతులు పంటలో నిలిచిన మురుగు నీటిని పంట నీటి తడులకు వాడరాదు. తెగులు సోకిన సమయంలో తాత్కాలిక నత్రజని ఎరువులను వేయడం నిలిపివేయాలి. తెగులు నివారణకు 33శాతం క్లోరిన్ కలిగిన బ్లీచింగ్ పౌడర్‌ను ఎకరాకు 4కేజీల చొప్పున పంట పుష్పించే ముందు సాళ్లలో చల్లాలి. లేదా డ్రిప్ పద్దతిలో మొక్క మొదుళ్ళ వద్ద ద్రావణంతో తడపాలి. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా, శాస్త్రవేత్తలు డా॥ హేమంత్‌కుమార్, డా॥ రవికుమార్, మండల వ్యవసాయ అధికారి శరత్‌బాబు, ఏఈవో, త్రివేణి, రైతులు ఇబ్రహీం, నాగేశ్వరరావు, రంగయ్య, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం విజయవంతం



**బోనకల్, జనవరి 31,, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోవిందాపురం (ఏ) గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం, గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద డా॥ తన్నీరు రాంప్రసాద్, సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, వైద్య శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు గ్రామంలోనిన ప్రజలకు అన్ని రకముల అనారోగ్య సమస్యలను పరిక్షించి ఉచిత ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద డా॥ తన్నీరు రాంప్రసద్, సర్పంచ్ మాట్లాడుతూ.... అనేక దీర్ఘకాలికమైన రోగాలను, అనేక మొండి రోగం నందు ఆయుర్వేద మందులు సమర్థంగా పనిచేస్తాయని, గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గత 2రోజుల నుంచి గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఆరోగ్యపరంగా ఏ సమస్య ఉన్న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి వచ్చి తమ సమస్యలను డాక్టర్‌కి తెలియజేయాలని తెలిపారు. ఈ ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించడం పట్ల సర్పంచుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద డాక్టర్, సిబ్బంది, పంచాయితీ కర్యదర్శి హిమబిందు, ఆశ వర్కర్లు, పంచాయితీ సిబ్బంది, దారా సురేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా ఆణిముత్యం "గీతాంజలి"కి అపూర్వ స్వాగతం పలికిన రాంరెడ్డి

### నేషనల్ రాక్ లైన్స్‌లో బంగారు పతకం
### గీతాంజలి సాధించడం అభినందనీయం





**కామేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం నెమలిపురి తండాలో సభావత్ చిన్న శారదల కుమార్తె గీతాంజలి స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4వ,తరగతి పూర్తి చేసుకుని 5వ తరగతిలో మామకన్ను గురుకుల పాఠశాలలో, 8వ,తరగతి చదువుతూ ప్రపంచంలో ఎత్తైన శిఖరం ఎవరెస్ట్‌ను అధిరోహించడానికి గీతాంజలి భువనగిరి రాక్‌లైన్ సెంటర్‌లో శిక్షణ పొంది తెలంగాణ రాష్ట్రం తరుపున డార్జిలింగ్‌లో జరిగిన నేషనల్ రాక్‌లైన్స్ లో గోల్డ్ మెడల్ సాధించింది.త్వరలో జరిగే ఎవరెస్ట్ శిఖరం అధిరోహించడానికి గీతాంజలి పాల్గొంటుందని,గీతాంజలి భవిష్యత్తులో దేశం, రాష్ట్రం,జిల్లా, ఊరు పేరు గౌరవించే లాగా విజయం సాధించాలని టిపిపిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి కోరారు. మంగళవారం స్వగ్రామానికి విచ్చేసిన 'గీతాంజలి'కి గోపాల్‌రెడ్డి,సర్పంచ్ భూక్యా విజయమోహన్,గ్రామస్తులు,యువకులు,ప్రజాప్రతినిధులు,రాజకీయ పక్షాల శ్రేణులు సాంప్రదాయ బద్ధంగా అపూర్వ స్వాగతం పలికారు.ఘనంగా సత్కరించి గీతాంజలి ప్రతిభను కొనియాడారు.గోపాల్‌రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు.భవిష్యత్‌లో అన్ని విధాలుగా ఆదుకుంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సర్పంచ్ విజయమోహన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావుసింగ్, దొడ్డ వేణు, సురేష్, బలరాం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామ యువజన నాయకులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రి మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:** సత్తుపల్లి మండలం, రుద్రాక్షపల్లి పంచాయతీ, సత్యంపేట గ్రామానికి చెందిన సింహాద్రి శ్రీనివాసరావు (42) మణుగూరు సమీపంలోని గోదావరి నదిలో ప్రమాద వశాత్తు పడి మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని స్వగ్రామమైన సత్యంపేట తీసుకురావడం జరిగింది. ఈ విషయం తెలుసుకన్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌లు సింహాద్రి పార్థీవ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే సండ్ర వెంట షేక్ చాంద్ పాషా, తడికమళ్ల ప్రకాష్‌రావు, మదీనా పాషా, అబ్బుల్లా, కోటి, వెంకటేశ్వరరావు తదితరులున్నారు.






## పలు కుటుంబాలను పరామర్శించిన మల్లు నందిని



**బోనకల్, జనవరి 31, ప్రభాతవార్త :** బోనకల్ మండల రావినూతల గ్రామంలో తెలంగాన రాష్ట్ర సీఎల్పీ నేత మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క పలు కుటుంబాలను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఇటీవలే అనారోగ్యానికి గురైన చేబ్రోలు మల్లికార్జునరావు, కొత్తపల్లి బాబుని పరామర్శించి వారి యోగక్షేమాలు తెలుసుకొని వారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చిన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావినూతల గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టికుంట రామకృష్ణ, కలకోట సొసైటీ అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు, మధిర ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దార బాలరాజు, చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ శ్రీను, యువజన కాంగ్రెస్ నాయకులు ఏసుపోగు హేమన్, బుడగ జంగాల మండల అధ్యక్షుడు జంగాల నాగరాజు, ఆవునూరి సత్యనారాయణ, మిరియాల నాగేశ్వరరావు, కొత్తపల్లి లాజర్, తాళ్ళూరి శ్రీను, పలువురు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాల పరిశీలన



**బోనకల్, జనవరి 31, ప్రభాతవార్త :** తెలంగాన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం మండల పరిధిలో చిన్న బీరవల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీడీవో మంగళవారం పరిశీలించి వైద్యులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుమాధవ్ మాట్లాడుతూ.... 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి వెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరికీ ఉచితంగా పరీక్షలు చేసి కంటి అద్దాలతో పాటు అవసరమైతే ఉచితంగా ఆపరేషన్లు సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని గ్రామాల్లో నిర్వహించే కంటి వెలుగు శిబిరాల్లో ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీవో సుబ్రహ్మణ్యశాస్త్రీ, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

## నేడు ఆళ్ళపాడులో భట్టి పర్యటన

**బోనకల్, జనవరి 31, ప్రభాతవార్త :** రేపు ఆళ్ళపాడు గ్రామంలో తెలంగాణ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారు. బుధవారం మధ్యాహ్నం 2గంటలకు మన ఊరు – మన బడి కింద మంజూకరైనటువంటి స్కూల్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర శాసన సభ్యులు తెలంగాణ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఎస్ఎంసీ చైర్మన్ కందుల పాపారావు, అధికారులు పాల్గొననున్నారు. ఆళ్ళపాడు గ్రామ కాంగ్రెష్ పార్టీ నాయకులు రేపు మధ్యాహ్నం 2గంటలకు చిన్న స్కూల్ వద్దకు రావాలని తెలిపారు.




# పాల్వంచ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు

- విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే వనమా

*పాల్వంచ, జనవరి 31 - ప్రభాతవార్త:* పాల్వంచ మున్సిపాలిటీకి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.వంద కోట్లు మంజూరు చేయించామని, డీఎంఎఫ్టీ కింద రూ.60 కోట్లు, సీఎం స్పెషల్ ఫండ్ కింద రూ.40 కోట్లు అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పాత పాల్వంచలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.60 కోట్లతో పనులు వెంటనే చేపట్టేందుకు కలెక్టర్ గారి ఖాతాలో జమ చేయడం జరిగిందని, వచ్చేనెల 15వ తేదీ కల్లా టెండర్ పిలవడం జరుగుతుందని అన్నారు. పనులు



చేజిక్కించుకున్న వారు బిల్లులు అయిన 5 రోజులకే చెల్లించడం జరుగుతుందని, రూ.వంద కోట్లతో పాల్వంచ పట్టణాన్ని కనీవినీ ఎరుగని రీతిలో సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, లైటింగ్, కమ్యూనిటీ హాల్స్ లాంటివి నిర్మిస్తామని, దశల వారీగా పనులు చేస్తామన్నారు. హైదరాబాద్ - సికింద్రాబాద్ జంట నగరాలుగా కొత్తగూడెం - పాల్వంచ పట్టణాలను తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో కొత్వాల శ్రీనివాసరావు, మంతపురి రాజుగౌడ్, ఎస్వీఆర్కే ఆచార్యులు, కాంపెల్లి కనకేష్, మల్లెల శ్రీరాంమూర్తి, కాల్వ ప్రకాష్‌రావు, దాసరి నాగేశ్వరరావు, చింత నాగరాజు, బేతంశెట్టి విజయ్, బండి చిన్న వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సోమయ్య, కేసుపాక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

*మంచుపల్లి, జనవరి 31 - ప్రభాతవార్త:*



మండలంలోని గౌతంపూర్ పంచాయతీలో కనకదుర్గ ఆలయం 22వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి అర్చకులు వేద మంత్రాలతో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ పెద్దలు మాట్లాడుతూ... భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీసునసలతో మనల్ని, మన కుటుంబాలను తల్లి కంటికి రెప్పలా కాపాడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిగాయి.

## ఎల్టా జిల్లా అధ్యక్షుడిగా దస్తగిరి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 31 - ప్రభాతవార్త:*



ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) జిల్లా అధ్యక్షుడిగా షేక్ దస్తగిరి, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్‌రావులను ఎన్నుకున్నట్లు ఎల్టా రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఈ కమిటీ గౌరవ అధ్యక్షులుగా తబితా సంధ్యారాణి, రవిప్రతాప్‌లతో పాటు ఉపాధ్యక్షులుగా రాంకుమార్, ఫణిశ్రీ, శైలజ, షేక్ మీరాహుస్సేన్, కోశాధికారులుగా షేక్ జహంగీర్ షరీఫ్, వారణాసి వెంకటేశ్వరరావు, మీడియా కార్యదర్శులుగా బాలు, సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా రవి, వాణి, తావుర్యా, జానకీదేవీలను ఎన్నుకున్నారు.

## జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ప్రతాప్ యాదవ్

*సుజాతనగర్, జనవరి 31 - ప్రభాతవార్త:* సుజాతనగర్ గ్రామానికి చెందిన వేలుపల ప్రతాప్ యాదవ్‌ను జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సోమవారం ఎన్నికయ్యారు. జాతీయ మహాసభలో అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. తనపై నమ్మకంతో యాదవ సంఘంలో జాతీయ స్థాయిలో ఎన్నుకోవడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. యాదవుల అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.



## డైరెక్టర్(పా) బాధ్యతలు చేపట్టిన బలరాంను సన్మానించిన నాయకులు

*కొత్తగూడెం, జనవరి 31 - ప్రభాతవార్త:*



సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్)గా విధులు నిర్వహిస్తూ డైరెక్టర్ (పా)గా అదనపు బాధ్యతలు చేపట్టిన బలరాంను బీఎంఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ నాయక్, యాదగిరి సత్తయ్య, టీఎస్ పవన్‌కుమార్, ప్రభాకర్‌రావు, సంగం చందర్, జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్‌లు పాల్గొన్నారు.

## పర్సనల్ విభాగం మాన్యువల్ విడుదల

*కొత్తగూడెం, జనవరి 31 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థలో మొదటిసారిగా సింగరేణికి సంబంధించిన పర్సనల్ విభాగం మాన్యువల్‌ను డైరెక్టర్లు బలరాం, సత్యనారాయణరావు, చంద్రశేఖర్‌రావు ఆవిష్కరించారు. 1984 సంవత్సరంలో అప్పటి జీఎం పర్సనల్ పీటీ థామస్ ఆధ్వర్యంలో సుమారు వంద పేజీలతో వివిధ గైడ్‌లైన్స్, సర్క్యూలర్ గురించి తెలియజేస్తూరాసిన మాన్యువల్‌ను వారు ఆవిష్కరించారు. జీఎంలు ఆనందరావు, బసవయ్య, ఎస్వోటు డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సుధాకర్, ఏజీఎం పర్సనల్ బీఆర్ దీక్షితులు, డీజీఎం పర్సనల్‌లు కే.శ్రీనివాసరావు, అజయ్‌కుమార్, ఏజే మురళీధర్‌రావు పాల్గొన్నారు.

## ఘనంగా డైరెక్టర్ (పా) చంద్రశేఖర్ పదవీ విరమణ

*కొత్తగూడెం, జనవరి 31 - ప్రభాతవార్త:* సింగరేణి సంస్థలో గత 39 సంవత్సరాలుగా పనిచేసి డైరెక్టర్



(ఓపీ, పా)గా పదవీ విరమణ చేసిన చంద్రశేఖర్‌ను మంగళవారం ఎస్అండ్‌పీసీ గార్డ్ ఆఫ్ హానర్‌తో ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు పలికారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ... సింగరేణీయులందరూ ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అనే నినాదంతో ముందుకు నడవాలని, తనకు ఇంత ఘనంగా వీడ్కోలు పలికిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా గారనడ్ ఆఫ్ హానర్ నిర్వహించి సన్మానించిన ఎస్అండ్‌పీసీ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంలు ఆనందరావు, బసవయ్య, ఎస్వోటు జీఎం కవితా నాయుడు, వెంకటేశ్వర్లు, కుమార్‌రెడ్డి, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ హనుమంతరావు, ఎస్వోటు జీఎం సెక్యూరిటీ వేణుమాధవ్, జాకీర్ హుస్సేన్‌లు పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ అభివృద్ధికి ప్రణాళికలే కీలకం

*కొత్తగూడెం, జనవరి 31 - ప్రభాతవార్త:*




పంచాయతీరాజ్ అభివృద్ధికి ప్రణాళికలే కీలకమని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. సబ్‌కే యోజనా సబ్‌కా వికాస్‌లో భాగంగా మంగళవారం జెడ్పీ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసేందుకు కమిటీ సభ్యులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జెడ్పీ సీఈవో విద్యాలత, జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో కంటి వెలుగు శిబిరం

*కొత్తగూడెం లీగల్, జనవరి 31 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు అందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్ళు అందిస్తారన్నారు. అదే విధంగా మరింత సమస్య ఉన్న వారికి శస్త్రచికిత్సలు కూడా చేయిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శిరీష, జడ్జిలు భానుమతి, నీరజ, రామారావు, సీపీవో అనీతావాణి, డిప్యూటీ డెమో ఫయాజ్ మొయినుద్దీన్, కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ పర్యా నాయక్, సుందర్, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## కలెక్టర్ సార్ రుణం తీర్చుకుంటాం

*పాల్వంచ రూరల్, జనవరి 31 - ప్రభాతవార్త:* మండలంలోని దంతెలబోరా ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ గద్దల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచాయతీకి ప్రత్యేక నిధులు కేటాయించిన కలెక్టర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు



పడుతున్న ఇబ్బందులను చూసి కలెక్టర్ స్పందించారని, సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆర్ఐ అచ్చు, వీఆర్వో శ్రీను, జేతియా, ఉప సర్పంచ్ వెంకట నరసమ్మ, ముత్యం, శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నేటి సాయంత్రంలోపు ధరఖాస్తు చేసుకోవాలి

**- జూమ్ మీటింగ్‌లో**

**డీఈవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 31 - (ప్రభాతవార్త):
జిల్లాలోని మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీ, ఎంఐఎస్, సీసీవో లతో ఏర్పాటు చేసిన జూమ్ సమావేశంలో జిల్లా విద్యాధికారి ఎన్ఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ... టీచర్ల బదిలీలు, ప్రమోషన్లకు సంబంధించి వచ్చిన ఎస్‌జీటీ ధరఖాస్తులను కాంప్లెక్స్ స్థాయిలో ప్రధానోపాధ్యాయులు వెరిఫై చేసుకొని మండల విద్యాధికారికి సబ్మిట్ చేయాలని, అలాగే ఉన్నత పాఠశాలలోని ధరఖాస్తులను పాఠశాల హెచ్ఎంలు ద్వారా మండల విద్యాధికారికి సబ్మిట్ చేయాలని, వచ్చిన ధరఖాస్తులు అన్నింటిని మండల విద్యాధికారులు మూడవ తారీకు ఉదయం నాటికి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి అందించాలని ఆదేశించారు. ఎవరైనా అప్పీల్స్ ఇవ్వాల్సిన ఉపాధ్యాయులు ఉంటే సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు నేరుగా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వచ్చి ధరఖాస్తులను అందజేయాలని అన్నారు. ఈ జూమ్ సమావేశంలో సెక్టోరియల్ అధికారులు నాగరాజశేఖర్, ఎస్‌కే సైదులు, సతీష్‌కుమార్, ఏపీవో కిరణ్‌కుమార్, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎంలు పాల్గొన్నారు.




## ఎస్ఆర్ వెరిఫికేషన్ కౌంటర్‌ని సందర్శించిన డీఈవో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 31 - (ప్రభాతవార్త):



ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషనర్లకు సంబంధించిన ఎస్ఆర్ వెరిఫికేషన్ కేంద్రాన్ని డీఈవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్ సందర్శించారు. సింగరేణి ఉన్నత పాఠశాలలో ఉన్న వెరిఫికేషన్ సిబ్బందితో మాట్లాడి వెరిఫికేషన్ చేసే విధానాన్ని అడిగి తెలుసుకొని తగిన సూచనలు, సలహాలు చేశారు.

## అదనపు ఛార్జీలను ఉప సంహరించుకోవాలి

కొత్తగూడెం టౌన్, జనవరి 31 - (ప్రభాతవార్త):



ఏసీడీ పేరుతో ప్రజలపై వేసే అదనపు ఛార్జీలను ఉప సంహరించుకోవాలని ఏఐకేఎంఎస్ నాయకులు కోరారు. సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కందగట్ల సురేందర్, మల్లికార్జున్‌రావు, కుంజా కృష్ణ, బండ్ల వెంకటేశ్వర్లు, భూక్యా కిషన్, పాషా, రఫీ, రామకృష్ణ, మురళి, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## డైరెక్టర్‌ను సన్మానించిన సీఐటీయూ నాయకులు

కొత్తగూడెం టౌన్, జనవరి 31 - (ప్రభాతవార్త):



సింగరేణి డైరెక్టర్ (ఓపీ, పా)గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన చంద్రశేఖర్‌ను సీఐటీయూ నాయకులు సన్మానించారు. హెడ్డాఫీస్‌లోని ఆయన ఛాంబర్‌లో చివరిరోజు విధులకు హాజరైన డైరెక్టర్‌ను వారు కలిసి శాలువ కప్పి సత్కరించారు. వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో శ్యాం కుమార్, విష్ణు, ఉదయ్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా బత్తుల

పాల్వంచ, జనవరి 31 - (ప్రభాతవార్త):
బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా పాత పాల్వంచకు చెందిన బత్తుల మధుచం ద్‌ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రెడ్డిమళ్ల వెంకటేశ్వరరావు విలేఖరులకు వివరాలు వెల్లడించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు మధుచంద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బస్ షెల్టర్, పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి

జూలూరుపాడు, జనవరి 31 - (ప్రభాతవార్త):



జూలూరుపాడు మండల కేంద్రంలో బస్‌షెల్టర్‌తో పాటు పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేసే వరకు ఉద్యమం ఆగదని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నాగులమీరా డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రంలో సుమారు 40 వేల పాపులేషన్ ఉన్నా ఇంత వరకు పబ్లిక్ టాయిలెట్స్, బస్ షెల్టర్ ఏర్పాటు చేయకపోవడం వల్ల జూలూరుపాడు మండల పరిసర ప్రాంత ప్రజల నుంచి వచ్చే ప్రజలందరూ వికలాంగులు, వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, అనేకసార్లు ఉన్నతాధికారులకు ప్రజా ప్రతినిధులకు గోడును విన్నవించినా సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోలేదని మళ్లీ ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పగడాల అఖిల్, కొండా హనుమంతరావు, కిలారు నరేష్, పానుగంటి మహేష్, ఉసికల నరసింహారావులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరెక్టర్‌కు సన్మానం



కొత్తగూడెం, జనవరి 31 - (ప్రభాతవార్త):
సింగరేణి ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందుతున్న డైరెక్టర్ (ఓపీ, పా) చంద్రశేఖర్‌ను సోమవారం రాత్రి ఘనంగా సన్మానించారు. సింగరేణిలో 39 సంవత్సరాలుగా పనిచేసి డైరెక్టర్ ఓపీగా పదవీ విరమణ చేయడం చాలా సంతోషంగా ఉందని వక్తలు కొనియాడారు. అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 40 కేజీల గజమాలతో ఆయనను సన్మానించి పూల కిరీటం వేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణరావు, పర్సనల్ జీఎంలు ఆనందరావు, బసవయ్య, ఎస్‌వోటు డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జీఎం మూరితన, సీఎంవో బీవీ రావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ పేరుతో చేస్తున్న దోపిడి సరికాదు

కొత్తగూడెం టౌన్, జనవరి 31 - (ప్రభాతవార్త):



ట్రేడ్ లైసెన్స్ పేరుతో మున్సిపల్ సిబ్బంది అడ్డగోలుగా చేస్తున్న వసూలు సరైంది కాదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి వ్యాపారస్తులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీలో ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేసూనత ట్రేడ్ లైసెన్స్ పేరుతో నోటీసులు ఇస్తున్నారని, గతంలో చిన్న షాపులకు రూ.600, పెద్ద షాపులకు రూ.1200 వసూలు చేసే వారని, కానీ ఇప్పుడు రూ.3 వేలకు పైగా కట్టాలని చెప్పడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, నిరంజన్ కుమార్, శరత్, కోళ్లపుడి ప్రవీణ్‌కుమార్, పత్తి మహేష్, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు మేనమామలా ఆదుకుంటున్న కేసీఆర్

పాల్వంచ, జనవరి 31 - (ప్రభాతవార్త):



కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలతో కేసీఆర్ పెళ్లి కాని పేదింటి ఆడపడుచులకు మేనమామలాగా ఆదుకుంటున్నారని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పాత పాల్వంచలోని తన స్వగృహంలో ఆయన 75 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, బిక్షమయ్య, హచ్చా, యూసఫ్ అలీ, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, బీఆర్ఎస్ నాయకులు మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, మల్లెల శ్రీరాంమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన సెక్యూరిటీ గార్డుకు సన్మానం

కొత్తగూడెం, జనవరి 31 - (ప్రభాతవార్త):
సింగరేణి కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సెక్యూరిటీ గార్డు కోలు ఎల్లయ్యను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఎస్ఎస్‌వో రమణారెడ్డిలు సన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ సుద్దాల నరసింహ, ఇన్‌స్పెక్టర్ రాజయ్య, జమేదార్ నారాయణ మూర్తి, కే.కుమార్, హనోక్ రాజు, మైస రాజేష్, పిట్టల చంద్రమోహన్, త్రిపాటి గులాం గౌస్, విజయ్‌కుమార్, జనార్ధన్‌రావు, బానోత్ ప్రసాద్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# మత్స్యకారుల జీవనోపాధికారికి ప్రత్యేక ప్రణాళికలు

**-కొత్తగూడెం జిల్లా**

**మత్స్యశాఖ అధికారి వీరన్న**

భద్రాచలం, ప్రభాతవార్త :
చేపల పెంపకంతో జీవనోపాధి పెంపొందించుట కొరకు, గిరిజన సొసైటీ ఏర్పాటు చేసుకుని చేపలు పట్టి జీవించడం కొరకు రూ.1,62,500 విలువగల మెటీరియల్ను పంపిణీ చేయడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మత్స్యశాఖ అధికారి వీరన్న అన్నారు. మంగళవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ప్రాజెక్ట్ అధికారి అందుబాటులో లేనందున తాను మత్స్య శాఖ సొసైటీ గ్రూపులకు మెటీరియల్ అందించడం జరిగిందని అన్నారు. టేకులపల్లి, ఇల్లందు, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, మణుగూరు, బూర్గంపహాడ్, పినపాక



మండలాల నుండి 14 సొసైటీలు 25 గ్రూపులకు 250 మంది చేపలు వృత్తితో జీవనాధారం పొందుతున్నందున వారికి గ్రూప్ సభ్యులకు బట్టి రూ.13వేలు విలువ గల మెటీరియల్ ఇసురు వల, గ్రేట్ వల, తెప్పలు, గ్రూప్కి రెండు సెట్లు చొప్పున అందించడం జరిగిందని తెలుపుతూ ఈ సొసైటీల పనితీరును బట్టి త్వరలో వీరికి మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఆయన అన్నారు. అనంతరం గ్రూప్ సభ్యులకు మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో భార్గవ్, శంభో, షఠరీస్ అసిస్టెంట్, ఏ.మంగరాజు, అనిల్, సహాయ సిబ్బంది, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో యువకుడికి 12 ఏళ్ళు జైలు శిక్ష

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:
2018ల భద్రాచలం మీదుగా కారులో తరలిస్తున్న 250 కేజీల గంజాయిని భద్రాచలం పోలీసులు పట్టుకున్నారు. ఒడిస్సా మల్కనగిరి నుంచి భద్రాచలం మీదుగా గంజాయి తరలిస్తుండగా నిమ్మలపాలెంకు చెందిన వలస లక్ష్మణరావును రిమాండ్కు తరలించారు. ఐదుగురు సాక్షులను ప్రవేశపెట్టగా వాదోపవాదాలు విన్న కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎం.శ్యాంశ్రీ తీర్పు వెల్లడించారు.

## 10వ తరగతి పూర్తి అయిన విద్యార్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం ప్రభాతవార్త:



ఖమ్మం, దమ్మపేట, కిన్నెరసాని, భద్రాచలం, ఐబిటి కళాశాల, రాజేందర్ నగర్తోపాటు తెలంగాణ రాష్ట్రంలో 9 ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో ప్రవేశం పొందుటకు విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గౌతం పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదాయం సంవత్సరంనకు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారికి రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతానికి చెందిన వారికి రూ.2లక్షలలోపు ఆదాయం కలిగి ఉండాలని, అట్టి అర్హులైన అభ్యర్థులు వారి దరఖాస్తులను సమర్పించుటకు ఆన్లైన్ వెబ్సైట్ను సందర్శించి వారి వివరాలను పొందుపరిచి తమకు ఆసక్తి ఉన్న కళాశాలలను ఎంపిక చేసుకోవాలని, అర్హులైన అభ్యర్థుల నుండి తమ దరఖాస్తులను 27 జనవరి 2023 నుండి 17 ఫిబ్రవరి 2023 వరకు తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించాలని ఆయన అన్నారు. కావున గిరిజన విద్యార్థులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని హెచ్.డేవిడ్రాజ్ సహాయ ప్రాజెక్ట్ అధికారి ఖమ్మం రీజియన్ వారు తెలిపారు.

## ఖమ్మం డీసీసీబీ మాజీ డైరెక్టర్ మృతి

భద్రాచలం ప్రభాతవార్త:
ఉమ్మడి ఖమ్మం జిల్లా టీడీపీ వ్యవస్థాపక నాయకుల్లో ఒకరు, ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బాంక్ బాజీ డైరెక్టర్ పాటిచిన్న వెంకటేశ్వర్లు(93) సోమవారం అర్ధరాత్రి 12:30 గంటలకు అనారోగ్యంతో భద్రాచలం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. భద్రాచలం సమీపంలోని ఎటపాక గ్రామానికి చెందిన చిన్న వెంకటేశ్వర్లు ఎన్టీఆర్ పిలుపుతో 1982లో టీడీపీలో చేరారు. ఎన్టీఆర్ పార్టీ ప్రారంభంలో భద్రాచలం వచ్చినప్పుడు ఆయన సోదరుడు ఇంటి వద్దనే బస చేశారు. ఆ తరుణంలోనే మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు టీడీపీ సభ్యత్వం తీసుకుని టీడీపీలో చేరారు. ఎటపాక సొసైటీ అధ్యక్షునిగా కొండబాల కోటేశ్వరరావు డీసీసీబీ చైర్మన్గా ఉన్న పాలక వర్గం కొ డీసీసీబీ డైరెక్టర్గా పనిచేసారు. తెలుగు రైతు జిల్లా నాయకుడిగా వ్యవహరించారు. దశబ్దాన్నార కాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. సోమవారం అస్వస్థతకు గురైన పిటి చిన్న వెంకటేశ్వర్లు భద్రాచలం ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. చిన్న వెంకటేశ్వర్లు మృత దేహానికి స్వగ్రామం ఎటపాకలోని వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలుసుకుని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ తాళ్ళూరి బ్రహ్మయ్య, సీపీఐ, సీపీఎం, టీడీపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు న్యావాదులు పలువురు ప్రముఖులు చిన్న వెంకటేశ్వర్లు మృతదేహం వద్ద పూల మాలల వేసి, నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయనతో ఉన్న జ్ఞాపకాలు పంచుకున్నారు.

# డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకై విద్యార్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర గురుకులాల కార్యదర్శి హైదరాబాద్ వారి ఆదేశానుసారం 2023-24వ విద్యా సంవత్సరామునకు గాను తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలకు అర్హులైన పురుష, మహిళా అభ్యర్థుల నుండి డిగ్రీ మొదటి సంవత్సరమునకు ప్రవేశం కల్పించుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రు ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి, ఖమ్మం జిల్లాలోని గురుకుల డిగ్రీ కళాశాలలు అనగా మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం, దమ్ముపేట, పెద్ద వాగు ప్రాజెక్ట్, ఖమ్మం కళాశాలలో చేరుటకు ఆసక్తి గల అభ్యర్థులు అనగా ఈ విద్యా సంవత్సరం ఇంటర్ ద్వితీయ సంవత్సరము మే-2023 పరీక్షకు హాజరగు విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, దరఖాస్తు చేయు విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదాయం సంవత్సరమునకు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారికి రూ.1.50లక్ష, పట్టణ ప్రాంతానికి చెందిన వారికి రెండు లక్షలలోపు ఆదాయం కలిగి ఉండాలని, ఇంటర్ విద్యార్హతలో తప్పనిసరిగా 40% మార్కులు పొంది ఉండాలని అన్నారు. అట్టి అర్హులైన అభ్యర్ధులు వారి దరఖాస్తులను ఆన్లైన్ సమర్పించుటకు వెబ్సైట్లను సందర్శించి వారి వివరాలను పొందుపరిచి అలాగని తమకు ఆసక్తి ఉన్న కళాశాలలను ఎంచుకోవాలని అన్నారు. కావున అర్హులైన నుండి తమ దరఖాస్తులు స్వీకరించు ఆఖరి తేదీ 5 ఫిబ్రవరి 2023 వరకు కలదని, అభ్యర్థులు త్వరితగతిన సమర్పించాలని హెచ్.డేవిడ్రాజ్ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఐటిడిఏ భద్రాచలం ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ వారు తెలుపుతూ ఈ కళాశాలలో చేరు అభ్యర్థులకు అన్ని రకాల ఉచిత వసతి సౌకర్యాలతోపాటు సెట్, నెట్, పీహెచ్డీ అర్హత గల అధ్యాపకులచే విద్యా బోధనతోపాటు ఉచితంగా స్టడీ మెటీరియల్స్ ప్రభుత్వ ఉద్యోగం, స్వయం ఉపాధి కోసం శిక్షణ, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, సౌకర్యం కూడా కల్పించబడునని ఆయన అన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జెడ్పిటిసి శ్రీలత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం మంగళవారం బూర్గంపహాడ్ మండలం గౌతపురం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉచితంగా పరీక్షలు చేసి తగిన కళ్లద్దాలు, మందులు అందిస్తున్నారు. కంటి వెలుగు కార్యక్రమం 6



నెలలు కొనసాగుతుంది. కంటి పరీక్షలు చెపించుకోవలిసిన వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాటు చేయాలని పంచాయతీ సిబ్బంది కోరారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి అందరు కలిసికట్టుగా కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరిపురపు స్వప్న, బూర్గంపహాడ్ మండల ఉప అధ్యక్షులు జక్కం సుబ్రహ్మణ్యం, గ్రామకమిటీ అధ్యక్షులు సోహెల్ పాషా, మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, వార్డు మెంబర్ సంపత్, అప్పల నాయుడు, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, సొంద్రు బాలకృష్ణ యాదవ్, కేసుపాక రమేష్, కేసుపాక బొందయ్యా, తోకల సతీష్, మంద ప్రసాద్, బర్ల ప్రవీణ్, సౌకత్ అలీ, కైపు శ్రీనివాసరెడ్డి, ఆరోగ్యం శాఖ సిబ్బంద బూర్గంపహాడ్ సెక్రటరీ కే.సాంబయ్య, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలపై మోపిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

**-సిపిఐ(ఎంఎల్)**

**ప్రజాపంథ్య ఆధ్వర్యంలో ధర్నా**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మొయ్యలేని భారం వేస్తున్న విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని అఖిల భారత ప్రగతి శీలత రైతు సంఘం(సిపిఐఎంల్ ప్రజాపంథ) నాయకుడు సాయన్న ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. మంగళవారం లచ్చిగూడెం సబ్ స్టేషన్ వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ.. విద్యుత్




సవరణ చట్టాన్ని కేంద్రం ఉపసంహార్మించుకోవాలని, రైతులకు ఉచిత విద్యుత్ను సరఫరా చేయాలని మోటర్లకు మీటర్లు పెట్టే పద్ధతిని ఉప సంహార్మించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో రానున్న కాలంలో ప్రజ ఉద్యమాలు చేపడుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సున్నం వీరభద్రాం, శంకర్, ముద్దరాజు, కుంజ కన్నయ్య, సురేష్ ఆదినారాయణ, కారం శ్రీను, ఇర్పా శ్రీను, కంగల రాముడు, కొరస రాముచిట్టి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీలలో అభివృద్ధి పనులు వేగం పెంచాలి

### మేజర్ పంచయితీల

### అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష



***ఖమ్మం,జనవరి 31, ప్రభాతవార్త :***

అధిక ఆదాయం కల గ్రామ పంచాయితీల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐడీఓసీ సమావేశ మందిరంలో అధికారులతో మేజర్ గ్రామ పంచాయితీల అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ నెల 18న ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు అట్టి నిధులతో ఏమేం చేపట్టాలో అధికారులకు ధిశానిర్ధేశం చేశారు. 10వేలకు పైగా జనాభా ఉండి మున్సిపాలిటీ లుగా కాని, పెద్దతండా, ఏదులాపురం, నేలకొండపల్లి, కల్లూరు, కొమ్మినేపల్లి, పాలేరు, తల్లాడ, గ్రామాలకునిధులు విడుదలకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి హామీ నిధులతో అభివృద్ధి పనులు విభిన్నంగా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాలన్నారు. పార్కులు, పారిశుద్యారిని ప్రత్యేక ప్రాజెక్టులు, ట్యాంక్ బండ్, గ్రంథాలయ భవనాలు, దుకాణ సముదాయాలు, పబ్లిక్ టాయిలెట్స్ కమ్యూనిటీ భవనాలు ఇండోర్ స్టేడియాలు, స్ధానిక అవసరాలకు కార్యాచరణ చేయాలన్నారు. నేలకొండపల్లి గ్రామంలో భక్త రామదాసు ధ్యాన మందిరం అభివృద్ధి పనులు, పాలేరులో పర్యాటక అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇది వరకే చేపట్టిన పనులు పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో స్ధానిక సంస్ధల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఇన్‌చార్జీ పంచాయితీ అధికారి వివి అప్పారావు, పీఆర్ ఇఇ కెవికె శ్రీనివాస్, డివిజనల్ పంచాయితీ అధికారి పుల్లారావు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సర్పంచులు, అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జోలికొస్తే సహించం

### బీఎస్పీ ఖమ్మం అసెండబ్లీ ఇన్‌చార్జీ

### అయితే గాని శ్రీనివాస్‌గౌడ్

***ఖమ్మం, జనవరి 31, ప్రభాతవార్త :***




తమ నాయకుడు డా॥ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ జోలికొస్తే సహించేది లేదని బీఎస్పీ ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జీ అయితగాని శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం హెచ్చరించారు. స్ధానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... గువ్వల బాలరాజు అనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే తమ నాయకుడు ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యాలు చేయడాన్ని ఖండిస్తూ రాజ్యాంగం ఇచ్చిన అవకాశంతో ఎమ్మెల్యేగా ఎన్నికై పదవిని అనుభవిస్తున్న గువ్వల బాలరాజు, రాజ్యాంగమే మెనిఫెస్టోగా పనిచేస్తున్న బీఎస్పీ పార్టీని బీఎస్పీ చీఫ్ డా॥ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ని విమర్శించడం హేయమైన చర్య అన్నారు. ఆదిపత్య కుల పార్టీలలో ఉన్న బహుజన ప్రజాప్రతినిధులు కేవలం సమాజంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న బహుజన నాయకులను విమర్శించడమే వారి కర్తవ్యంగా చేసుకోకూడదని సూచించారు. అన్ని పార్టీలూ బహుజన ఓటు బ్యాంకును చీల్చి, బహుజనులపై పార్టీల ముద్రవేస్తూ ఉన్న సమయంలో మన ఓటు మనకే అనే నినాదంతో పనిచేస్తున్న బీఎస్పీ పార్టీని, ఎవ్వరి ఓట్లో చీల్చే, పార్టీగా చిత్రీకరించాలని ప్రయత్నించడం నీతిమాలిన చర్య అన్నారు. సమాజంలో బ్రతుకుతున్న ప్రజలందరికీ వారి వారి దామాషా ప్రకారం బడ్జెట్‌లో కేటాయింపులు ఉండాలని, అందరికీ సమాన అవకాశ్యాలు ఉండాలని, పోరాడే పార్టీ బీఎస్పీ పార్టీ అన్నారు. కుల, మతాలకు అతీతంగా బారతరాజ్యాంగమే మర్గాదర్శిగా పనిచేస్తున్న బీఎస్పీ పార్టీని బ్రాహ్మణ ఆధిపత్యమే లక్ష్యంగా పనిచేస్తున్న బీజేపీ పార్టీతో ఒక్కటి చేయాలని చూడడం అనేది బీఆర్ఎస్ పార్టీ యొక్క కుట్ర పూరిత చర్య అన్నారు. ఇప్పటికైనా బహుజన ప్రతినిదులను కీలుబొమ్మలుగా, బహుజన నాయకులను విమర్శించేందుకే కాకుండా వారి నియోజకవర్గాలలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో మమేకమయ్యేలా చేస్తే బాగుంటుందని కేసీఆర్‌కు ఆయన సలహా ఇచ్చారు. డా॥ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన ఉద్యోగాన్ని త్యాగం చేసి బహుజనుల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తుంటే బహుజన సమాజం తన వెంట నడుస్తున్నారనే అక్కసుతోనే అధికార పార్టీ ఈ విధమైన దుశ్చర్యలకు దిగిందని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. బీఎస్పీ జిల్లా మహిళా కన్వీనర్ బానోత్ రజిని, జిల్లా ఇసిమెంబర్ కొమ్ము ప్రసాద్, 4వ డివిజన్ అధ్యక్షులు పెసరమళ్ళీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సస్యభారత్‌పై విద్యార్ధులకు అవగాహన




***ఖమ్మం విద్యావిబాగం, జనవరి 31, ప్రభాతవార్త :***

స్ధానిక మామిళ్ళగూడెం శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో సస్యభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఏఈ రంజిత్‌రెడ్డి మంగళవారం హాజరైయ్యారు. ఇందులో భాగంగా పిల్లలకి రైతుల యొక్క కష్టాన్ని వారి యొక్క విలువలను తెలియజేశారు. ఆహారం విలువలను, భవిష్యత్తులో ఏ విధంగా నడుచుకోవాలో పిల్లలకు వివరించారు. పిల్లలకు భవిష్యత్తులో ఏ విధంగా నడుచుకోవాలో పిల్లలకు వివరించారు. పిల్లలకు చదువు పైన ఆసక్తి కలిగే విధంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ కాంపీటీషన్,, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్ధులకు సిర్టిపికెట్లను, మెడల్స్‌లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య,డీజీఎం చేతన్, కో ఆర్డినేటర్ నాగేందర్, ఆర్ఐ జయప్రకాష్, ప్రిన్సిపాల్ నీరజ,ప్రైమరీ ఇన్‌చార్జీ ఝాన్సీ, పిపీటీ ఇన్‌చార్జి గీత, సైన్స్ డిపార్టమెంట్ అఖిల్‌రాజ్, షర్ఫీస్, ఉపాద్యాయునీ ఉపాద్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.







## సీతారాంపురంలో అభయాంజనేయ విగ్రహం ప్రతిష్ట

***దుమ్ముగూడెం ప్రభాతవార్త:***



మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న ఉమ సమీత సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం శ్రీ ఆభయాంజనేయ స్వామి విగ్రహ్ ప్రతిష్ట మంగళవారం వేద మంత్రోస్ వాల నడుమ అంగరంగ వైభోవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు రాఘవ శర్మ ఆధ్వర్యంలో క్షేత్ర పాలకుడు గ్రామ రక్షకుడుగా సిందూర వర్ణ ఆభయాంజనేయ స్వామి విగ్రహ్ ప్రతిష్ట అంగరంగ వైభోవంగా జరిగింది. ఈ సందర్భంగా కలస ప్రతిష్ట సకల దేవతల మండపారధాన, స్వామి వారికి పాలబివాసం, జాలది, రత్నదివాసం, యంత్రాప్రతిష్టపాన, విగ్రహ ప్రతిష్టపన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందు ధర్మ ప్రచార పరిషత్ దుమ్ముగూడెం మండల ధర్మ చార్య, పీలక నాగేంద్రరెడ్డి ఆధ్వర్యంలో 11 రగాల హనుమన్ చాలీసా పారయణం శ్రీరామ రక్ష సూత్రం అత్యంత వైభోవంగా నిర్వహించారు. స్రోతలను పారయణం మంత్ర ముగ్ధలను చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివరామకృష్ణ సరోజిని దంపతులు, లక్ష్మీనరసింహ సింహాద్రి దంపతులు, అర్చకులు యశ్వంత్ శర్మ, భజన బృందం సభ్యులు అశోక్‌రెడ్డి, రాజశేఖర్, రమేష్, పుష్పలత, మహేశ్వరి, చుట్టూ పక్క గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఏసీడీ పేరుతో విద్యుత్ ఛార్జీల పెంపును ఉపసంహరించాలి

### -ఆర్డీవోకు సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద వినతి

***భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త :***



అడ్వాన్స్ కంజంప్షన్ డిపాజిట్ (ఏఈడీ) పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచటాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద భద్రాచలం పట్టణ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ప్రతినిధి బృందం స్థానిక ఆర్డివోకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి కెచ్చెల కల్పన మాట్లాడుతూ .. ఇప్పటికీ పలు మార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ప్రభుత్వం, ఇప్పుడు ఏఈడీ పేరుతో చార్జీల భారం పెంచడం దారుణమైన విషయమన్నారు. పెంచిన చార్జీలు తగ్గించనట్లు అయితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు రామదాసు, శారధ, రమణ, షకీరా, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

***దుమ్ముగూడెం ప్రభాతవార్త:***



దుమ్ము గూడెం గ్రామంలో తరతరాలుగా వెలిసి ఉన్న గ్రామ దేవత శ్రీ ముత్యలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలం వాస్తవ్యుడు కర్రి వెంకటరమణ మాధవి దంపతులు ఇచ్చిన నూతన పట్టు వస్త్రాములతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామలకు భక్తులు అధిక సంఖ్యల అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి, తీర్ధప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవాలయ ఆవరణలో దేవస్థానం కమిటీ నిర్వహించారు.




## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

*మణుగూరు క్రైమ్,జనవరి 31 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో మద్యం మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని కూనవరం గ్రామానికి చెందిన మడకం రాంబాబు(40)తాగుడికి బానిసై మద్యం మత్తులో పురుగుల మందు తాగి మృతి చెందాడు. మృతుడికి భార్య,కూతురు,కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి,మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## చింతిర్యాలకాలనీలో ఉచిత వైద్యశిబిరం

*అశ్వాపురం,జనవరి31,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని చింతిర్యాలకాలనీ గ్రామపంచాయతీలో మంగళవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ జి అరుణ 181మంది రోగులను పరీక్షించి మందులను అందజేశారు. శిబిరానికి హాజరైన రోగులకు ఆయుర్వేద జీవనశైలి,ఔషధాల విశిష్టలను తెలిపే కరదీపికలను అందజేశారు. ఈ శిబిరంలో సర్పంచ్ పాయం భద్రయ్య,ఉపసర్పంచ్ వెన్నా అశోక్‌కుమార్, ఏఎన్‌ఎం ఇందిర,ఫార్మాసిస్ట్ శ్రీనివాస్,రాధిక,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి31:*



సింగరేణి సంస్థ డైరెక్టర్(పీఅండ్‌పీ)గా నియమితులైన మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి మణుగూరు మండలం పీవీకాలనీ క్రాస్‌రోడ్డు నందు శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజీఎం నర్సిరెడ్డి, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఊట్కూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

*మణుగూరు రూరల్,జనవరి 31 ప్రభాతవార్త:*

మణుగూరు మండలం మల్లెపల్లి గోదావరిలో ఆదివారం సరదాగా ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగిన సత్తుపల్లికి చెందిన సింహాద్రి శ్రీనివాసరావు(40) మృతదేహం ఎట్టకేలకు లభ్యమైంది. మణుగూరు పోలీసులు సిఐ.ముత్యం రమేష్ ఆధ్వర్యంలో ఎస్సై.రాజ్‌కుమార్ గత మూడు రోజులుగా గజ ఈతగాళ్లతో మల్లెపల్లి గోదావరి పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాడంతో మంగళవారం శ్రీనివాసరావు మృతదేహం లభ్యమయింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై.రాజ్‌కుమార్ తెలిపారు.

# మణుగూరు ఏరియాలో 125 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**-ఇదే స్ఫూర్తితో అందరూ పని చేయాలి**

**-మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**




*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి31:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 10.56 లక్షల టన్నులకు గాను 13.25 లక్షల టన్నులు సాధించామని, ఏరియాలో 125 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితో సాధ్యమైనంత వరకు రక్షణతో కూడిన ఉత్పత్తి పైనే ప్రత్యేక దృష్టి పెట్టి జనవరి మాసంలో 125 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని ఇందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అందరూ పని చేయాలన్నారు. గడిచిన మాసంలో రైల్వే ద్వారా 8,26,340లక్షల టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 4,41,567 లక్షల టన్నులు, రోప్ వే ద్వారా 57,809 వేల టన్నులు మొత్తం 13,25,716 లక్షల టన్నుల బొగ్గు రవాణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏజీఎంలు జి.నాగేశ్వర్‌రావు, డి.వెంకటేశ్వర్లు, పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, ఎస్.రమేష్, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజ్, పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా జీఎంను కలిసిన ఏఐటీయూసీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి31:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి సంస్థ డైరెక్టర్(పీఅండ్‌పీ)గా పదోన్నతి పొందిన సందర్భంగా మంగళవారం మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.వీరస్వామి, ఎంవీ.రామనర్సయ్య, గోపిశెట్టి శివయ్య, ఆవుల నాగరాజు, సుబానీ, గంగాధర్, మల్లేష్, రవికుమార్, సారయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పోరాట ఫలితంగా ప్రీమియర్ వర్కర్ల చర్చలు విజయవంతం

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి31:*



మణుగూరు ఏరియా ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ చేసిన పోరాటం ఫలితంగా వర్కర్ల చర్చలు విజయవంతమయ్యాయని, యాజమాన్యం సమస్యను పరిష్కరించిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి తెలిపారు. ఆయన మంగళవారం ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడినట్లు తద్వారా సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. కార్మికులకు రావాల్సినటువంటి జీతభత్యాలు, ఏరియర్స్‌పై యాజమాన్యంతో అగ్రిమెంటు చేయడం జరిగిందన్నారు. సింగరేణి ఎక్స్‌ప్లోజివ్ జనరల్‌మేనేజర్ గంగరాజు, మణుగూరు ఏరియా మేనేజర్ దేవేందర్‌రెడ్డి, రెహమాన్, ఏఐటీయూసీ నాయకులు ఆర్.లక్ష్మీనారాయణ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భద్రాచలం ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. నిత్యం రాముని జపం చేసే బిజెపి కేంద్ర ప్రభుత్వం, దక్షిణ అయోధ్యగా విరాసిల్లుతున్న భద్రాచలం అభివృద్ధి పట్ల తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. భద్రాచలంను రామాయణం సర్క్యూట్‌లో చేర్చాలని, అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పాండురంగాపురం సారపాక రైల్వే లైన్ నిర్మాణానికి నిధులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం ఎంపీగా డాక్టర్ మీడియం బాబా ఉన్న సమయంలో ఆయన కృషి మేరకు రైల్వే లైన్ సర్వే జరిగినప్పటికీ నేటికీ నిధులు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. భద్రాచలంకు ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు వీలుగా రెండు రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేస్తూ పార్లమెంట్లో తీర్మానం చేయాలని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ ముంపుతో భద్రాచలంకు పొంచి ఉన్న ప్రమాదంపై కేంద్ర జల సంఘం సిఫార్సు మేరకు రెండు రాష్ట్రాల ఇంజనీరింగ్ నిపుణులతో సర్వే చేయించే విధంగా పార్లమెంటులో చర్చించి పరిష్కారం చూపాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు నేటి నుండి జరగబోయే పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో భద్రాచలం సమస్యలపై చర్చించాలని విజ్ఞప్తి చేశారు.

# పదోన్నతి పొందిన ఏరియా జీఎం వెంకటేశ్వరెడ్డికి సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి31:*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం జి. వెంకటేశ్వరరెడ్డి సంస్థ డెరెక్టర్(పీఅండ్‌పీ)గా నియమితులైన సందర్భంగా మంగళవారం ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు మణుగూరు జర్నలిస్టులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పదోన్నతి పొందిన ఏరియా జీఎం వెంకటేశ్వరరెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను సంస్థ డైరెక్టర్‌గా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటానని, ప్రత్యేకంగా రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్, సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధి, సంక్షేమానికి అంకిత భావతంతో పనిచేస్తానన్నారు. పక్కా ప్రణాళికతో సంస్థ అభివృద్ధి చేస్తూ కొత్త మైన్ ఏర్పాటు వంటి అంశాలపట్ల నిబద్ధతో పనిచేస్తానన్నారు. విద్యుత్ సంస్థలకు కోల్ అవసరం బాగా ఉందని, డిమాండ్‌కు తగ్గట్లుగా కోల్ ఉత్పత్తి పెంచనున్నట్లు ఆయన తెలిపారు.

# తాత మధుకు పొంగులేటిని విమర్శించే స్థాయి, అర్హత లేదు

**-దమ్ముంటే పొంగులేటి పై పోటీ చేసి గెలువమని సవాల్**
**- జిల్లాలో భవిష్యత్తు రాజకీయాల కోసమే ఆత్మీయ సమ్మేళనాలు**
**- పొంగులేటి వర్గం నాయకుడు డా॥ కోటా రాంబాబు**



*మధిర, జనవరి 31, ప్రభాతవార్త :*

ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుకు ప్రజా నాయకుడైన తమ నాయెకుడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని విమర్శించే అర్హత, స్థాయి లేదని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వర్గం నాయకుడు డా॥ కోటా రాంబాబు మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధిరలో తన నివాసంలో సీనియర్ నాయకులు ఐలూరు వెంకటేశ్వరరెడ్డి, యన్నం కోటేశ్వరరావు, దేవిశెట్టి రంగా, మందడపు తిరుమలరావు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, ఉమ్మినేని కృష్ణ, చిలక వెంకటేశ్వరరావు, ఎర్రగుంట రమేష్ తదితరులతో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టీఆర్ఎస్ పార్టీ ఎదుగుదలకు ఎనలేని కృషి చసిన నిస్వార్ధ నాయకుడు పొంగులేటి శ్రీనన్న అని ఆయనను విమర్శించే స్థాయి తాతా మధుకు ఎక్కడిదని అన్నారు. ప్రజారాజ్యం పార్టీలో తిరస్కరణకు గురైన మధు ఎన్‌ఆర్‌ఐగా చలామని అవుతూ చేసిన మర్చిపోయారని ప్రజాక్షేత్రంలో గెలవకుండా అడ్డదారిలో పార్టీ పదవులను దక్కించుకున్న ఆయన నీతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. స్వార్ధ రాజకీయ విధానాలను అమలు చేస్తున్న మధు జిల్లాలో టీఆర్ఎస్ పార్టీలో వర్గ విబేధాలకు మూలకారకుడుగా నిలిచాడని విమర్శించారు. కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల ప్రభావం ఉన్న కమ్మం జిల్లాలో పార్లమెంట్ సభ్యునిగా, స్వతహాగా గెలిచిన పొంగులేటికి ప్రజల ఆదరణ మద్దతు ఉన్నదని రాంబాబు పేర్కొన్నారు. ఎడున్నర ఏళ్ళుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన అన్ని ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధుల గెలుపు కోసం అధిష్టాన సూచనల మేరకు పనిచేసిన నాయకుడు పొంగులేటి అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలువుంచుకున్న పొంగులేటినీ అడ్డుకోవడానికి టీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న నీతిమాలిన పనులను చూసి ప్రజలు అసహించుకుంటున్నారని రాంబాబు అన్నారు. జిల్లాలో జరిగిన అన్ని ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్దుల గెలుపు కోసం అధిష్టాన సూచనల మేరకు పనిచేసిన నాయకుడు పొంగులేటి అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న పొంగులేటినీ అడ్డుకోవడానికి టీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న నీతిమాలిన పనులను చూసి ప్రజలు అసహించుకుంటున్నారని రాంబాబు పేర్కొన్నారు. జిల్లాలో ప్రత్నామ్నాయ రాజకీయ వేదిక కోసమే ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని వీటిని అడ్డుకునేందుకు ఎన్ని ఆటంకాలు సృష్టించిన ప్రజలు స్వచ్ఛందంగా విజయవంతం చేస్తున్నారని రాంబాబు అన్నారు. అర్హతను స్థాయిని మరిచి విమర్శలు చేసే నాయకులు వారి నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. తాతా మధుకు దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తమ నాయకుడు పొంగులేటి పై పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. తమ నాయెకుడిపై టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా తాతా మధు చేసిన ఆరోఫణలను విమర్శలను వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమం సాధ్యం

**జాలిముడి గ్రామంలో హాత్ సే హాత్ జోడో ప్రారంభం: మల్లు నందిని విక్రమార్క**



*మధిర,జనవరి 31, ప్రభాతవార్త :*

దేశంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అభివృద్ధి కార్యక్రమాల అమలు కేవలం కాంగ్రెష్ పార్టీ తోనే సాధ్యమని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని జాలిముడి గ్రామంలో హాత్‌సేహాత్ జోడో ఇంటింటి యాత్రను ప్రారంభించారు. గడపగడపకు వెళ్ళి రాజీవ్ గాంధీ సంకల్పిత కాంగ్రెస్ పార్టీ సందేశంతో కూడిన ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన కాంగ్రెస్ పార్టీ ఆ తర్వాత దేశంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దేశాన్ని అగ్ర దేశాల సరసన నిలిపిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలదన్నారు. గడిచిన 8ఏళ్లుగా దేశంలో సామాన్యుడికి జీవించే పరిస్థితులు లేకుండా పోయాయని, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ రంగానికి అప్పచెప్పడంతో యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం నిరంకుశ విధానాల అమలు పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి ప్రజాస్వామ్య విలువలకు తూట్లు కొడుతున్నదని విమర్శించారు. రాష్ట్రంలో అదికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. తెలంగాన రాష్ట్రాన్ని ప్రజల ఆకాంక్ష మేరకు ఇచ్చిన కాంగ్రెష్ పార్టీకి ద్రోహం తలపెట్టేలా ఆ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో నిలిచ ఉన్నదని, ఆ పార్టీని అడ్డుకోవడం రాజ్యాంగేతర శక్తుల వలన సాద్యం కాదని అన్నారు. రానున్న ఎన్నికల్లో పేద బడుగు బలమీన వర్గాలతో పాటు అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నదన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే పథకాలను రాహుల్‌గాంధీ సందేశాన్ని ప్రజలకు వివరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెష్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెష్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెష్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, ముదిగొండ మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు, జాలిముడి గ్రామ సర్పంచ్ బొగ్గుల పద్మావతి, సర్పంచులు పులిబండ్ల చిట్టిబాబు, మదార్ సాహెబ్, నాయకులు దారా బాలరారజు, చిలువేరు బుచ్చిరామయ్య, దుపం వెంకటేశ్వరరెడ్డి, నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, కరివేద రాంబాబు, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి కృష్ణారెడ్డి, దావీదు, ముదిగొండ బీసీ సెల్ అధ్యక్షుడు వల్లపాటి కృష్ణయ్య, చిన్నసత్తి ఎల్లయ్య, కందిమల్ల వీరబాబు, ముదిగొండ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాంబాబు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## 24 గంటల విద్యుత్ అంతా బోగస్

**అప్రకటిత విద్యుత్ కోతలతో రైతుల ఇబ్బందులు**



*గుండాల, జనవరి 31 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఒకప్పుడు కరెంట్ ఉంటే వార్త, ప్రస్తుతం మా ప్రభుత్వంలో కరెంట్‌పోతే వార్త అంటూ రైతులకు 24 గంటలు త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తుందని చెప్పడం మానుకోవాలని 24 గంటల విద్యుత్ అంతా బోగస్ అని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు ఈసం శంకర్, కొమరం శాంతయ్య, వాంకుడోత్ అజయ్‌లు అన్నారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌వద్ద రైతులచే నిరంతరాయంగా త్రీఫేస్ విద్యుత్‌ను అందించాలని, అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాలని మంగళవారం ఆందోళన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా విద్యుత్ కోతలు విధిస్తున్నారని సమయ పాలన లేకుండా విద్యుత్ అంతరాయం కలగడంతో రైతులు రాత్రివేళల్లో పంట చేలకు నీళ్ళు పెట్టేందుకు వెళ్ళాల్సి వస్తుందని మళ్ళీ పాత రోజులు వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణా రాష్టంలో కరెంట్ కోతలు ఉంవని చెప్పిన ప్రభుత్వం కోతలు షురూచేయడంతో రైతులు త్రీవంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అంతే కాకుండా ఎసిడి పేరుతో విద్యుత్ వినియోగదార్లపై అదనపు భారం మోపడం సరైంది కాదన్నారు. ఎసిడి చార్జీలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరంతరాయంగా త్రీఫేస్ కరెంట్ సరఫరా చేయాలని అప్రకటిత విద్యుత్ కోతలు నివారించి ఎసిడి పేరుతో ప్రజలపై భారం తగ్గించాలని లేనియెడల ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి కృష్ణ, మంగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలి



*నల్లగొండ టౌన్, జనవరి 31 ప్రభాతవార్త*

మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి కార్యక్రమంలో భాగంగా నేడు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పట్టణంలోని 35వ వార్డు పద్మనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కమలమ్మ పాఠశాల, అదే విధంగా 11వ వార్డు కతాలగూడలోని ప్రాథమిక పాఠశాలను మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి మున్సిపల్ సిబ్బందితో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాఠశాలలను ప్రారంభిస్తారని, పాఠశాలల ప్రారంభోత్సవానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలల్లో ఇరువైపులా మొక్కలు నాటాలని, శానిటేషన్ ఏర్పాటు చేయాలని, మైదానాన్ని ఇసుకతో నింపి విద్యార్థులు ఆటలు ఆడుకునేలా విధంగా తయారు చేయాలన్నారు. 47వ వార్డులో ఏర్పాటు చేసిన విద్యానగర్ అమృత్ పార్కును కూడా తనిఖీ చేశారు. పార్కును కూడా ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మున్సిపల్ ఎసిపి నాగిరెడ్డి, డీఈలు నరసింహారెడ్డి, వెంకన్న, ఏఈలు దిలీప్, రవీందర్, ప్రవీణ్, ఎస్ఐలు ముర్తుజా, శంకర్, జెపీవో ఖాదర్, ప్రధానోపాధ్యాయులు పరమేష్, హరితహారం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ పాదయాత్ర సందేశాన్ని విస్తరిస్తాం

*తిప్పర్తి,31జనవరి,ప్రభాతవార్త:*

స్వార్థపర శక్తుల కుయుక్తులతో విచ్ఛిన్నమవుతున్న దేశాన్నిసమైఖ్యం చేయడానికి కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర సందేశాన్ని గ్రామగ్రామాన విస్తరిస్తామని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ టిపిసిసి ఇచ్చిన పిలుపులో భాగంగా రాహుల్ పాదయాత్ర సందేశాన్ని హాత్‌సే హాత్‌జోడో అభియాన్ కార్యక్రమం ద్వారా గ్రామగ్రామాన ఇంటింటికి చేరవేయడానికి ప్రతి కార్యకర్తతో కలిసి కృషి చేస్తామన్నారు. రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన జోడో పాదయాత్ర దేశవ్యాప్తంగా విద్యావంతులు, నిరుద్యోగులు యువత, వ్యవసాయదారులు కూలీలు భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగిందని అన్నారు. దేశ సమైఖ్యత సందేశంతో సామాన్య ప్రజల జీవితాన్ని క్షణంగా అధ్యయనం చేసిన రాహుల్ పరిణితి చెందిన రాజకీయవేత్తగా రూపాంతరం చెందారన్నారు.

# విద్యుత్ అదనపు చార్జీలు రద్దుచేయాలి

*దమ్మపేట, జనవరి 31 ప్రభాతవార్త:* విద్యుత్ వినియోగదారులపై ఎసిడి పేరుతో వేస్తున్న అదనపు చార్జీలను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ ప్రజాపంధా ఆధ్వర్యంలో మందలపల్లి సబ్ స్టేషన్‌ను మంగళవారం ముట్టడించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై ఎసిడిఓ పేరుతో అదనపు భారాన్ని మోపడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో మద్యతరగతి ప్రజలు మరింత కష్టాల్లోకి కూరుకుపోయి విద్యుత్ వినియోగానికి దూరమౌతున్నారని అన్నారు. సంక్షేమం పేరు చెప్పి ప్రగల్భాలు పలికే బిఆర్ఎస్ ప్రభుత్వం అడ్వాన్స్ పేరుతో వసూళ్ళకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అన్ని స్థాయిలో 24గంటల విద్యుత్ అందిస్తున్నామని అనేక ప్రగల్భాలు పలికి ఇప్పటికే వ్యవసాయానికి కోతలు ప్రారంభించిందన్నారు. విద్యుత్ సంస్థకు సంబంధించిన దాదాపు రూ.33వేల కోట్ల బకాయిలను చెల్లించకుండా ఆ బాకీలను కెసిఆర్ ప్రభుత్వం ప్రజలపై భారాలు వేయడానికి పూనుకుందని ఆరోపించారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును సిపిఐఎంఎల్ ప్రజాపంధా తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు.



వెంటనే ఎసిడి పేరుతో వేస్తున్న అదనపు చార్జీలను ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎఇకి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో తోడెం దుర్గమ్మ, తామా కుమారి, కోండ్రు లక్షిమ, రాజమ్మ, కాక రాము, తెల్లం నాగేష్, సున్నం జగన్, కీసరి వెంకటేష్, బొంత కుమార్, పూనెం నర్సింహారావు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ప్రజాపంధా ధర్నా

## ఎసిడి పేరుతో అదనపు చార్జీలు ఉపసంహరించుకోవాలి

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:* ఎసిడి పేరుతో విద్యుత్ వినియోగదారులపై వేస్తున్న అదనపు చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజాపంధా ఆధ్వర యంలో స్థానిక సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి సబ్‌స్టేషన్ వద్దకు చేరుకొని ఎడికి వినతిపత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రజాపంధా నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై ఎసిడిఓ పేరుతో అదనపు




భారాన్ని మోపడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో మద్యతరగతి ప్రజలు మరింత కష్టాల్లోకి కూరుకుపోయి విద్యుత్ వినియోగానికి దూరమౌతున్నారని అన్నారు. సంక్షేమం పేరు చెప్పి ప్రగల్భాలు పలికే బిఆర్ఎస్ ప్రభుత్వం అడ్వాన్స్‌ల పేరుతో ప్రజలపై భారాలను మోపడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. 27లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24గంటల విద్యుత్ అందిస్తున్నామని ప్రగల్భాలు పలికి ఇప్పటికే వ్యవసాయానికి కోతలు ప్రారంభించిందన్నారు. వ్యవసాయినికి 24గంటల ఉచితంగా కరెంట్ అందిస్తామని చెప్పి ప్రభుత్వం నేటికి విద్యుత్ సంస్థకు ఎలాంటి చెల్లింపులు చేయలేదని ఫలితంగా విద్యుత్ సంస్థకు ప్రభుత్వం వేలాదికోట్లు బాకీ పడిందన్నారు. వెంటనే ఎసిడి పేరుతో వేస్తున్న అదనపు చార్జీలను ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోకినేపల్లి ప్రభాకర్, వాసం బుచ్చిరాజు, లక్ష్మణరావు, కె భూలక్ష్మి, గొంది లక్ష్మణరావు, కుంజా అర్జున్, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులపై అదనపు చార్జీలను తక్షణమే రద్దు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

*కామేపల్లి, ప్రభాతవార్త:* సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా కామేపల్లి, కారేపల్లి సంయుక్త మండలాల కమిటీల ఆధ్వర్యంలో కొత్త లింగాల క్రాస్ రోడ్‌లో విద్యుత్ ఉపకేంద్రం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. రైతులు, పార్టీ శ్రేణులు ఏసీడీ చార్జీలు రద్దు చేయాలని, 24గంటలు విద్యుత్ ఇవ్వాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ధర్నాకి ముందు ఇల్లందు, ఖమ్మం మెయిన్ రోడ్డులో కార్యకర్తలు ర్యాలీ చేసి సబ్ స్టేషన్ ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ....అడిషనల్ కన్జక్షన్ బిల్లు పేరుతో అదనపు చార్జీలను వినియోగదారులపై వసూలు చేసేందుకు ప్రభుత్వం అడ్వాన్స్ పేరుతో వినియోగారుల భారాన్ని మోపుతుందని అన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలపై పన్నులు వేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంట్ పోవట్లేదని ప్రగల్బాలు పలుకుతున్నారని 24గంటలు ఉచితంగా విద్యుత్ వ్యవసాయానికి అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ




నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కావడం లేదని అన్నారు. విద్యుత్ విషయంలో కేటీఆర్‌వి అన్ని జాట మాటలేని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న 24లక్షల వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ సక్రమంగా అందకపోవడంతో రైతులు తీవ్ర నష్టాలకు గురౌతున్నారని అన్నారు. రాష్ట్ర విద్యుత్ సంస్థ రూ.33వేల కోట్ల బకాయితో కొనసాగుతున్నప్పటికీ ఇట్టి భారాన్ని ప్రజలపై మోపడం ఎంతవరకు సమంజసమని అన్నారు. 500లకు పైగా యూనిట్లు వినియోగించే వినియోగదారులపై ఏసీడి చార్జీలు చెల్లించాలని ఉండగా ఇప్పుడు 3యూనిట్లు వినియోగించే వినియోగదారులపై భారాన్ని పేద, మధ్య తరగతి వారిపై మోపుతున్నదని అన్నారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ స్వతంత్రంగా తీసుకోక ప్రభుత్వ నష్టాలను ప్రభుత్వ విధానాలు భాగంగా అమలు




చేయడానికి పూనుకున్నదని ఆరోపించారు. అడిషనల్ కన్జక్షన్ బిల్లును ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఈ ఎన్.శ్రీనివాసులు కీ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎన్‌వి రాకేష్, ప్రగతిశీల రైతు సంఘం ఖమ్మం డివిజన్ అధ్యక్షులు లక్ష్మీనర్సింహ, నాయకులు వద్దే వెంకటేశ్వర్లు, భాస్కర్, కిషన్, చల్లా రాజు, నర్సయ్య, రాము, బాలు, శ్రీను, రంగ్య లఘుపతి, నాగేశ్వరరావు, కనకారావు, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంగ్యా నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే హరిప్రియ

*కామేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:* కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన భూక్యా మంగ్యా నాయక్ కుటుంబాన్ని మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియహరిసింగ్‌నాయక్ పరామర్శించారు. మంగ్యానాయక్ మృతి తీరని లోటు అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపంను వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడైన టీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భూక్యా రాంబాబుని ఓదర్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ధనియాకుల



హన్మంతరావు, సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, జాస్తిపల్లి ఉపసర్పంచ్ బత్తుల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో వైద్య సదుపాయాలు కల్పించాలి:సిపిఐ




*దమ్మపేట, జనవరి 31 ప్రభాతవార్త:* ప్రజలకు అందుబాటులో వైద్య సదుపాయాలు కల్పించాలని కోరుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారికి, తహశీల్దార్ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ మండలంలో దాదాపు 50వేల మంది జనాభా ఉండగా ఎక్కువ మంది నిరుపేదలు, నిరక్షరాస్యులు ఉన్నారని వీరందరికి సరైన వైద్యం అందించేందుకు గాను దమ్మపేట వైద్యశాలలో సరైన వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇక్కడ ఆరు పడకలు మాత్రమే ఉన్నాయని కావున వీటిని 30పడకలకు పెంచాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని, అన్నిరకాల మందులు ఉండేలా చూడాలని కోరారు. అంతే కాకుండా ఇద్దరు డాక్టర్‌లను నియమించాలని, 24గంటలు వైద్య సదుపాయాలు ఉండాలని, ప్రసూతి కాన్పులు దమ్మపేట ఆసుపత్రిలోనే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ళమూడి శివకృష్ణ, సంకుపాక ధర్మ, బత్తుల సాయి, బెజవాడ రాము, దొంగ లక్ష్మినారాయణ, జానీభేగం, తుపాకుల శాంతి, జాన్‌బీ, కృష్ణవేణి, వెంకటేశ్వరావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్‌పాడులో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



*దమ్మపేట, జనవరి 31 ప్రభాతవార్త:* మండల పరిధిలోని గణేష్‌పాడు గ్రామంలో మంగళవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల(జిఎడి) ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ శోభారాణి 109 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. పలు ఆరోగ్య సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ఎస్ భార్గవి, సెక్రటరీ విజయ్ , ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్‌లు ప్రారంభం

*అశ్వారావుపేట రూరల్, జనవరి 31 ప్రభాతవార్త:* అశ్వారావుపేట మైనార్టీ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశానికి అడ్మిషన్‌లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ సృజన్ శారా మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మైనార్టీ బాలికల



అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ పాఠశాల, కళాశాలలను స్థాపించడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో అశ్వారావుపేట బాలికల కళాశాల ప్రగతి పథంలో మంచి ఫలితాలను సాధిస్తుందని పేర్కొన్నారు. 2023-24 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి, ఎంపిసి గ్రూపుల ప్రవేశానికి అడ్మిషన్‌లు ప్రారంభం అయినావి కావున అర్హత కలవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్‌ల చివరి తేది 15.02.2023గా తెలిపారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**కారేపల్లి, ప్రబాతవార్త, జనవరి 31**

అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రబుత్వం వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం రిలీప్ పండ ద్వారా ఆర్దికంగా ఆదుకుంటుందని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, వైస ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, అజ్మీర వీరన్నలు అన్నారు. మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం సీతారాంపురంకు చెందిన మోర్తాల రమాదేవికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 23వేల చెక్‌ను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ బాదిత కుటుంబాల



సమస్యలను గుర్తించి నియోజకవర్గంలో ఇతోదికంగా ప్రభుత్వం ద్వారా ఆర్దికసహాయాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాలు వైద్య ఖర్చుల నిమిత్తం తప్పనిసరిగా ఆసుపత్రులకు వెళ్లిన క్రమంలో ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ ద్వారా ఆర్దికంగా ఆదుకుంటుందన్నారు. సింగరేణి మండలంలో అనేక కుటుంబాలకు సిఎం రిలీఫ్‌పండ్ ద్వారా ఆర్దిక సహాయం అందజేసినట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని నిరాశకు గురికావద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల శ్రీనివాసరావు, సొసైటీ వైస్‌చైర్మన్ దారావత్ మంగీలాల్ , మండల బిసి సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరక్టర మర్సకట్ల రోశయ్య, మార్కెట్ కమిటి డైరక్టర్ వాంకుడోతు నరేష్, భూక్యా రాంకిషోర్‌నాయక్, బిఆర్ఎస్ మండల యూత అద్యక్షులు యర్రబెల్లి రఘు, కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను, పాల్గొన్నారు.

# సిసి కెమెరాలతో నేరాల నియంత్రణ

**కారేపల్లి, ప్రబాతవార్త, జనవరి 31**

గ్రామీణ ప్రాంతాలలో ప్రధాన కూడలిలో సిసి కెమెరాలను ఏర్పాటుచేస్తే నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కారేపల్లి ఎస్ఐ పి రామారావు అన్నారు. సింగరేణి మండలం పాటిమీద గుంపు గ్రామంలో పంచాయతీ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన 4 కమ్యూనిటి సిసి కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటువల్ల అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. నేరాల నియంత్రణ,చేధనలో సిసి కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సిసి కెమెరాల ఏర్పాటుకు చొరవ చూపాలని సూచించారు. పిబ్రవరి 11న ఖమ్మం కోర్టులో మెగా లోక్ అదాలత్



నిర్వహించబడుతుందని అన్నారు. ఫిబ్రవరి 1 నుండి 11 వరకు ఏవైనా కేసులు ఉంటే వాటిని బాదితులు రాజీ చేసుకుని కోర్టుకు హాజరైతే కేసును పూర్తిగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదం, దాడులు, చీటింగ్, వివాహబందానికి సంబందించిన, చిన్న దొంగతనాల కేసులు లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం



చేసుకోవాలన్నారు. పిర్యాదుదారులు నేరస్తుడు ఇద్దరు తమ ఆదార్ కార్డు తీసుకుని ఖమ్మం కోర్టుకు హాజరు కావాలని ఇతర వివరాలకు 7981 014 445 , 9491 8929 33 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాటిమీద గుంపు సర్పంచ్ బానోతు శంకర్,ఉపసర్పంచ సోమ్లా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంసెట్,నీట్ కోచింగ్‌కు పర్సా దంపతుల వితరణ

**కారేపల్లి, ప్రబాతవార్త, జనవరి 31**

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమైన ఎంసెట్,నీట్ కోచింగ్‌కు సంబందించి విద్యార్దులకు స్టడీ మెటీరియల్ అందించే క్రమంలో పర్సా అనంతరామయ్య ట్రస్టు చైర్మన్ దంపతులు పట్టాబిరామారావు, విజయలక్ష్మీలు రూ. 15వేల చెక్‌ను మంగళవారం ప్రబుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలంకు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు, నేతలు అందజేసారు. ప్రబుత్వ జూనియర్ కళాశాలలో జనవరి మొదటి వారంలో ఎంసెట్, నీట్ కోచింగ్‌ను ఉచితంగా ఇస్తున్నారు. ఈ క్రమంలో స్టడీ మెటీరియల్ లేక ఇబ్బంది పడుతున్న క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూచన మేరకు పర్సా దంపతులు ఆర్ది క సాయం అందజేసారు. అదేవిధంగా సింగరేణి వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు రూ. 4వేలను అందజేసారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత శిక్షణ అందజేస్తున్నా కళాశాలకు వచ్చే అనేక మంది విద్యార్దులు ఆర్దికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దాతలు సహకారం అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల శ్రీనివాసరావు, సొసైటీ



వైస్‌చైర్మన్ దారావత్ మంగీలాల్ , మండల బిసి సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరక్టర మర్సకట్ల రోశయ్య, మార్కెట్ కమిటి డైరక్టర్ వాంకుడోతు నరేష్, భూక్యా రాంకిషోర్‌నాయక్, బిఆర్ఎస్ మండల యూత అద్యక్షులు యర్రబెల్లి రఘు, కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను, పాల్గొన్నారు.

# నిత్య ఉచిత అల్పాహార వితరణ

**వైరా, జనవరి31,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిత్య ఉచిత అల్పాహార వితరణ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా గత 8 రోజులుగా వైరాలోని వివిధ కూడలి వార్డుల నందు అందిస్తున్నారు. మంగళవారం 10వ వారర్డులో ఎస్సీ కాలనీ గండగలపాడు గ్రామంలో కౌన్సిలర్ కర్నాటి నందిని అల్పాహారం ధాత నంబూరు మధు, విజయరాణి దంపతులు ఉచిత అల్పాహారాన్ని ప్రజలకు అందించారు. జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతిరోజు హంగర్ రిలీఫ్ ప్రోగ్రాం క్రింద ప్రపంచంలో రోజుకు కోటి మందికి అల్పాహారం అందిస్తుందని అన్నారు. అందులో భాగంగా జిల్లా 320ఈకి 20 వ్యాన్‌లను అందించిందని, ఖమ్మం జిల్లాకు 4 వ్యాన్‌లు అందించిందని, దీని ద్వారా జిల్లాలో నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, మిర్యాలగూడెం, కొత్తగూడెం, తల్లాడ, వైరాలో నిత్య ఉచిత అల్పాహారం అందిస్తుందని అన్నారు. నల్గొండలో 225 రోజుల నుండి, సూర్యాపేటలో 80 రోజుల నుండి, మిర్యాలగూడ నుండి 40 రోజుల నుండి పేద ప్రజలకు అల్పాహారం అందిస్తున్నారని ఆయన తెలిపారు. ధాతలు ముందుకు వసేనత వారి పేరు మీద ప్రజలకు నిత్య ఉచిత అల్పాహార అందిస్తామని మధు తెలిపారు. వైరా లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కౌన్సిలర్ కర్నాటి నందిని అభినందించారు. ఇటువంటి నిత్య ఉచిత



అల్పాహార వితరణ ప్రజలకు ప్రతిరోజు అందించడం పట్ల క్లబ్‌కు ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, కర్నాటి హనుమం తరావు, వై.బుచ్చిరామారావు,శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## పల్లె దవాఖానాలకు నూతన డాక్టర్ల నియామకం

**కారేపల్లి, ప్రబాతవార్త, జనవరి 31**



సింగరేణి మండల పరిదిలోని పలు ప్రాధమిక ఆరోగ కేంద్రాలలో విదులు నిర్వహించేందుకు మంగళవారం పిహెచ్‌సిలో వైద్యాధికారి సురేష్ సమక్షంలో నియామక పత్రాలను అందజేసారు. మాదారం పల్లెదవాఖానాకు డాక్టర్ తులసిదాస్, సీతారాంపురం సిహెచ్ విద్య, ఉసిరికాయలపల్లి వి మౌనిక, మొట్ల గూడెం హరీష, పేరుపల్లి మాధవి మంగళవారం బాద్యతలు సీ ్వకరించారు.

## తాటిపూడిలో కంటి వెలుగు విజయవంతం



**వైరా, జనవరి31,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2వ విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం అయిందని తాటిపూడి ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ నల్లమల బాంధవిచౌదరి తెలిపారు. వైరా లయన్స్‌క్లబ్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు వుంద్రు శ్యామ్‌బాబు ఆధ్వర్యంలో తాటిపూడిలో 19వ తారీఖు నుండి 12 రోజులపాటు ఉచితంగా కంటి పరీక్షలు 710 మంది ప్రజలకు పరీక్షలు నిర్వహించామని, 250 మందికి కళ్ళద్దాలు అందించామని, ఇంకా 145 మందికి కంటి అద్దాలు అందించాల్సి ఉందని ఆమె తెలిపారు. 1 నుండి కొష్టాల గ్రామంలో రెండు రోజులపాటు నిర్వహించిన అనంతరం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామని కంటి వైద్యనిపుణులు వుంద్రు శ్యామ్‌బాబు తెలిపారు. 100 రోజులు ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ డాక్టర్ అనంతరాముల, డేటా ఎంట్రీ డీఈవో పి.కిరణ్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ సిహెచ్.శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, పి.ఉమాజ్యోతి, ఆశావర్కర్లు ఎస్.ఝాన్సి, పి.విజయలక్ష్మి, ఎస్.భవాని, వివి.కోటేశ్వరి, వై.యశోధ, వి.రజిని పాల్గొన్నారు.

## లతీఫ్‌కు నివాళి అర్పించిన మదన్‌లాల్



**వైరా, జనవరి31,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఫిషరీస్ కాలనీకి చెందిన మాజీ వైరా మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు షేక్ లతీఫ్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అక్కడికి వెళ్లి భౌతికఖాయం వదనద పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం లతీఫ్ కుటుంబ సభ్యులను మదన్‌లాల్ ఓదార్చారు. నివాళి అర్పించిన వారిలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, దొంతెబోయిన గోపి యాదవ్, యంగ్రాతి గోపాలరావు తఉన్నారు.

# ప్రభుత్వానికి, కేసీఆర్ నాయకత్వానికి ప్రజలు అండగా నిలవాలి

## తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే సండ్ర





**కల్లూరు, జనవరి 31, ప్రభాతవార్త**

నిరుపేద, మధ్య తరగతి ప్రజలు వైద్య చికిత్సల వలన ఆర్థిక ఇబ్బందులకు గురికాకుడదనే సదుద్దేశంతో సీఎం కేసీఆర్ గొప్ప మానవతా దృక్పథంతో దేశంలో, ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం ఆర్ఎఫ్ పథకం అమలు చేయడం జరుగుతుందని తెలంగాణ ప్రభుత్వానికి, కేసీఆర్ నాయకత్వానికి ప్రజలు అండగా నిలవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వీరయ్య అన్నారు. కల్లూరు డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 25 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు గాను రూ. 11 లక్షల 50 వేల ఐదు వందల నగదును, కళ్యాణలక్ష్మి పథకం ద్వారా 14 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 14 లక్షల విలువైన చెక్కులతో పాటు నూతన వధువుకు ఎమ్మెల్యే సండ్ర తన సొంత ఖర్చుతో పెళ్లి కానుకగా చీరలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తరువాత జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. దేశంలో, ఏ రాష్ట్రంలో అమలుకానటువంటి సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని అన్నారు. కల్లూరు మండలంలో 17 కమ్యూనిటీ హాల్స నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఒక్కో కమ్యూనిటీ హాల్‌కు రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించడం జరుగుతుందని, త్వరితగతిన పనులు ప్రారంభించాలని అన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యతను కూడా గ్రామ, మండల నాయకత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కల్లూరు ప్రభుత్వ హైస్కూల్‌కు రూ. 70 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలు అర్థం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయసమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, తహాశీల్దార్ బాబ్జి ప్రసాద్, బి. రవికుమార్, ఎస్ఐ కొండలరావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, నాయకులు బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు రామారావు, చిన్న కోరుకొండి సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, ఎంపిటిసి కొండూరు కిరణ్‌కుమార్, మండల రైతు సంఘం అధ్యక్షులు కర్నాటి జయబాబురెడ్డి, ఎఎంసి డైరెక్టర్ కట్టా ఆర్లప్ప, మండలంలోని సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి వ్యక్తి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**కల్లూరు, జనవరి 31, ప్రభాతవార్త**

ప్రతి వ్యక్తి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహాశీల్దార్ బాబ్జి ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం సర్పంచ్ రత్తమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పౌర హక్కులకు ఆటంకం కలిగించిన, కలిగిన, ఇబ్బందులు పెడుతున్న తమకు సమాచారాన్ని అందించాలని కోరారు. పౌరులు సమాజంలో స్వేచ్ఛగా జీవించవచ్చని, మాట్లాడే హక్కు ఉందని, క్రమ శిక్షణ పద్ధతిలో రాజ్యాంగానికి లోబడి జీవిస్తు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి. కొండలరావు, ఎంపిడిఓ బి. రవికుమార్, ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి స్టాలిన్, కార్యదర్శి మౌనిక, ఎంపిటిసి చిట్టిబాబు, పాలకవర్గం, ప్రజలు పాల్గొన్నారు.

## కృష్ణారావు దంపతులకు ఘన సన్మానం



**సత్తుపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:**

జేవీఆర్ ఓసీలో ఫోర్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న వి. కృష్ణారావు పధవీ విరణమ పొందిన సందర్భంగా మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దంపతులకు ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు . ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్‌గా ఏఐటీయూసీ యూనియన్‌కు కృష్ణారావు ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి జి. ఆశీర్వాదం, ఫిట్ కార్యదర్శి ధారా భీమయ్య, సుధాకర్, గట్టయ్య, వెంకటేశ్వర్లు, నర్సింహారావు, రాంచందర్, వీరభద్రు పాల్గొన్నారు.

## బధిలీపై వెళ్తున్న ఏసీపీకి సన్మానం



**సత్తుపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:**

కల్లూరు ఏసీపీగా ఎన్ వెంకటేష్ విధులు నిర్వహించి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు బధిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం ఆయన కార్యాలయంలో పలువురు ప్రముఖులు కలిసి సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. కల్లూరు సబ్ డివిజన్‌లో దాదాపు నాలుగు సంవత్సరాలు సుధీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించి అన్ని వర్గాల ప్రజలతో స్నేహ పూర్వకంగా తత్సంబంధాలతో మంచి అధికారిగా పేరు ప్రఖ్యాతలు పొందారని కొనియాడారు. ఆయన ఎక్కువ కాలం విధులు నిర్వహించిన సమయంలో ఉన్నతాధికారి అనే అహంకారం లేకుండా ఫ్రెండ్లీ పోలీస్‌గా, సామాన్యుడిగా, ప్రజలతో తత్సంబంధాలు కొనసాగిస్తూ డివిజన్‌లో మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఏసీపిని సన్మానించిన వారిలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరారావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, భారతి మెడికల్ షాప్ నిర్వాహకులు ఒగ్గు శ్రీనివాస్‌రెడ్డి, కొత్తూరు ఉప సర్పంచ్ పి. పురుషోత్తం, పట్టణ ప్రముఖులు తదితరులున్నారు.

## ఆర్టీసీ అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోండి



**తల్లాడ, జనవరి 31, ప్రభాతవార్త**

ఆర్టీసీ వారు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకుని, ఆర్టిసిను ఆదరించాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి కోరారు. మంగళవారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ మారెళ్ళ మమత అధ్యక్షతన ఏర్పాటు చేసిన దివ్యాంగుల బస్‌మేళా, ప్రజల వద్దకు ఆర్టిసి కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లతో పల్లెవెలుగు, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ప్రయాణించవచ్చని తెలిపారు. సర్పంచ్ మారెళ్ళ మమత మాట్లాడుతూ దివ్యాంగుల బాధను అర్థం చేసుకుని గ్రామపంచాయితీలో ఇలాంటి దివ్యాంగుల బస్ పాస్ మేళా నిర్వహించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాసరావు, పంచాయితీ సెక్రటరి వేణు, సుడా శేషగిరి, ఆర్టిసి ఏడిసి పివి. రావు, సిబ్బంది కిన్నెర ఆనందరావు, సుంకర రమేష్, కంచి శాంసన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి

**తల్లాడ, జనవరి 31, ప్రభాతవార్త**




సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సిఫారసు మేరకు 13 మంది లబ్ది దారులకు మంజూరైన రూ. 4,98,000/- విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు, జనవరి 31, ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయం ఏరియాకు చెందిన నాయకులు కొండపల్లి మహేశ్వరరావు సతీమణి కొండపల్లి లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగళవారం లక్ష్మీ కుటుంబాన్ని సందర్శించి, లక్ష్మీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఆమె మృతిపట్ల తీవ్ర సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. భర్త కొండపల్లి మహేశ్వరరావు, కుమారడు కొండపల్లి శ్రీరామ్, కుమార్తె శివమంచి శకుంతల, శివమంచి సాయికుమార్, సాయి అనురుద్, అభిషేక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, నాయకులు ఉబ్బన వెంకటరత్నం, న్యాయవాది పప్పుల రత్నాకర్, సీహెచ్. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే విద్యుత్ ఏసిడి ఛార్జీలు రద్దు చేయాలి

**పెనుబల్లి, జనవరి 31, ప్రభాతవార్త**



విద్యుత్ వినియోగదారులపై ఏసిడి పేరుతో ప్రభుత్వం మోపుతున్న అదనపు ఛార్జీలను రద్దు చేయాలని కోరుతూ ప్రజా పంథా పె మండల కమిటి ఆ మంగళవారం ట్రాన్స్‌కో ఏడికి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే స్లాబ్‌ల పేరుతో అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారని, 30 రోజుల్లోపు తీయాల్సిన విద్యుత్ బిల్లులను తీయకపోవడం వలన కూడా అదనపు భారం పడుతుందన్నారు. విద్యుత్ సంస్థకు ప్రభుత్వం బకాయి ఉన్న ఇరవై వేల కోట్ల రూపాయల అప్పులను తక్షణమే చెల్లించాలని కోరారు. రైతులకు అందజేస్తున్న 24 గంటల విద్యుత్‌లో కూడా అపరిమితమైన కోతలు విధిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీమండల ప్రధాన కార్యదర్శి బీరెల్లి లాజర్, కట్ల ప్రసాద్, వసంత వెంకటి, మాచిబోయిన వెంకట నరసయ్య, వల్లెబోయిన వెంకటేశ్వరరావు, కవ్వాసి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డా. దయానంద్‌ను పరామర్శించిన మాజీ ఎంపీ పొంగులేటి, వైఎస్ షర్మిల



**సత్తుపల్లి, జనవరి 31, ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా నాయకులు, సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డా. మట్టా దయానంద్ గత రెండు రోజుల క్రితం అస్వస్థతకు హైదరాబాదులోని ప్రముఖ వైద్యశాల కిమ్స్ లో చికిత్స పొందుతున్న డా. మట్టా దయానంద్‌ను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్ టీపీ



రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల మంగళవారం వేరు వేరుగా వెళ్లి పరామర్శించారు. దయానంద్ ఆరోగ్య పరిస్థితి గురించి ఆయన సతీమణి డా. రాగమయిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యు లకు ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని సందర్భంగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్ టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలలు ఆకాక్షించారు.

## ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

**నిడమనూరు, జనవరి 31 ప్రభాతవార్త**
నిడమనూరులోని మోడల్ స్కూల్‌లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రంజిత తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లకు, 7 నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశానికై నోటిఫికేషన్ జారీ అయినందున ఫిబ్రవరి 15లోపు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## డిసివోను పరామర్శించిన వివిధ సొసైటీ చైర్మన్‌లు

**నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:**
మాతృవియోగంకు గురైన ఖమ్మం డిసివో విజయకుమారిని మంగళవారం పోలిశెట్టిగూడెం నందు డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలం



లోని వివిద పిఏసిఎస్ చైర్మన్‌లు వెళ్ళి పరామర్శించారు. డిసివో విజయకుమారి మాతృమూర్తి అరికొట్ల భాగ్యమ్మ ఇటీవల ఖమ్మం రూరల్ మండలం లోని పోలిశెట్టిగూడెంలో మృతి చెందారు. మృతురాలు భాగ్యమ్మ చిత్రపటం వద్ద వారు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నారం, నాచేపల్లి, బోదులబండ, రాజారామ్‌పేట పిఏసిఎస్ చైర్మన్‌లు వందనపు నాగేశ్వరరావు, తన్నీరు సత్యనారాయణ, అనంతు కాశయ్య, పగిడిపత్తి శ్రీను, మందడపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ పూజలో పాల్గొన్న తుమ్మల



**నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:**
బోదులబండ గ్రామ పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఏటుకూరి వెంకటరామారావు (ప్రకాశరావు) నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ కార్యక్రమం నందు మంగళవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో దేవుని చిత్రపటం ముందు ఆయన కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా పలువురుని ఆయన పలుకరించారు. అందరితో ఆయన కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి, జూకూరి గోపాలరావు, మండల నాయకులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొమ్మూరి నరేష్, కడియాల శ్రీనివాసరావు, యెనికె జానకిరామయ్య, కోనేరు కిశోర్, మంకెన వెంకటేశ్వరరావు, తలశిల రాధాకృష్ణ, కోటేశ్వరరావు, యడవల్లి సైదులు, కడియాల నరేష్, వాకదాని నాగేశ్వరరావు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన...

**కేజీబీవీ స్కూల్‌లో విద్యార్థులను చితకబాదిన వార్తల కథనాలపై విచారణ**

### స్పందించిన జిల్లా అధికారులు

### విచారణ జరిగిన అధికారులు ఏస్‌వోకి

### ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలికి షోకాజ్ నోటీసులు

**తిరుమలాయపాలెం,జనవరి 31, ప్రభాతవార్త :**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులను గదిలో బంధించి విచక్షణారహితంగా దారుణంగా కొట్టి ఒక్కొక్క విద్యార్ధినితో 60గుంజీలు తీయించిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. విద్యార్ధిని తల్లిదండ్రులు చెప్పిన వివరాలు వార్త పేపర్లో వచ్చిన కథనానికి జిల్లా అధికిఆరులు జేసీడీవో ఉదయ్‌శ్రీ, డీసీపీవో విష్ణు వందనాల, ఎంపీడీవో జయరాం, ఎంపీపీ మంగీలాల్, సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి విచారణ జరిపారు.



విద్యార్థులతో మాట్లాడిన జీసీడీవో ఉదయశ్రీ, డీసీపీవో విష్ణు వందనాలు కళాశాల ఎస్‌ఓకి ఇంగ్లీష్ ఉపాధ్యాఉలకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని వారికి సరైన క్రమశిక్షణతో పాటు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూసుకోవాలని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో ఎంతో నమ్మకంతో ఆడపిల్లలను కేజీబీవీలో చేర్చారు. వారికి మెరుగైన విద్యను, సౌకర్యాలను అందిస్తూ స్నేహాభావంతో విద్యాబుద్దులు నేర్పాలని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం

**చండూరు, జనవరి 31 ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే తన లక్ష్యమని కస్తూరి ఫౌ ండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ పేర్కొన్నారు. మంగళవారం ఇడికుడలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో ప్రాథమిక పాఠశాలలో ఆధునికీకరించి, నేడు భవనానికి రంగులు వేసి బోరు ఏర్పాటు చేయగా కస్తూరి చరణ్ ప్రారం భించి మాట్లాడారు. 2017లో కస్తూరి ఫౌండేషన్ ప్రారంభించినప్పుడు విద్యారంగాన్ని సేవా రంగంగా ఎంచుకుని ఆరు సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నా రు. నేటి సమాజంలో వివిధ హోదాలో ఉన్న వాళ్లు గతంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన



వారేనని గుర్తు చేశారు. నేడు అలాంటి ప్రభుత్వ పాఠశాలలు మౌళిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామ యువకు ల కోరిక మేరకు పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం భోదించేందుకు ఒక వాలంటీర్‌ను కస్తూరి ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పేదరికంతో ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతోనే ఫౌండేషన్ ఆధ్వ ర్యం లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. మన ఊరి బడులను మనమే బాగుచేసుకోవాలని, తరగతి గదిలోనే దేశ భవిష్య త్ నిర్మాణం ఉంటుందన్నారు. అనంతరం ఆయన ను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గురువా రావు, సర్పంచ్ లింగయ్య, ప్రధనాఉ పాధ్యాయులు పిల్లి యాదగిరి, ఎస్ఎంసి చైర్మన్ నస్రీన్, లక్ష్మీనా రాయణ, పంతంగి గిరి, ఓంకారం, నరేందర్‌రెడ్డి, మహేష్, పాల్గొన్నారు.




## రైతులకు గడ్డలు లేని యూరియాను సరఫరా చేయండి



**నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:**
రైతు అవసరాలను దృష్టిలో పెట్టుకుని గడ్డలు లేని యూరియాను రైతులకు సరఫరా చేయాలని డిపిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. మంగళవారం డిపిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యం లో నేలకొండపల్లి మండలంలోని వివిద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్‌ల బృందం ఖమ్మం నగరంలోని మార్క్‌ఫెడ్ మేనేజర్ సునితను కల్సి విజ్ఞప్తి చేసారు. గడ్డలు కట్టిన యూరియాను సరఫరా చేయడం వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు చెప్పారు. గడ్డలు కట్టని యూరియాను రైతులకు సరఫరా చేయాలని వారు కోరారు. ఈ బృందంలో చెన్నారం, నాచేపల్లి, బోదులబండ, రాజారామ్‌పేట పిఏసిఎస్ చైర్మన్‌లు వందనపు నాగేశ్వరరావు, తన్నీరు సత్యనారాయణ, అనంతు కాశయ్య, పగిడిపత్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపంథా ఆధ్వర్యంలో ధర్నా ఆంధోళన




**నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:**
పెంచిన విద్యుత్ ఏసిడి చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు
మంగళవారం నేలకొండపల్లి లోని విద్యుత్ ఏఇ కార్యాలయం ముందు ధర్నా ఆంధోళన నిర్వహించారు. ఇరవై నాలుగు గంటలు విద్యుత్ సరఫరా పేరిట విద్యుత్ వినియోగదారుల పై ఏసిడి చార్జీల భారంను మోపడం అన్యాయమని వారు ఆంధోళన వ్యక్తం చేసారు. విద్యుత్ వినియోగదారు లకు భారంగా మారిన ఏసిడి చార్జీలను తక్షణమే తగ్గించాలని వారు నినాధాలు చేసారు. అనంతరం విద్యుత్ కార్యాలయం అధికారికి వినతిపత్రంను వారు అందచేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య, నాయకులు పగిడికత్తుల రామదాసు, చిర్రా బిక్షం, పగిడికత్తుల నాగేశ్వరరావు, కొండా దుర్గాప్రసాదు, సిహెచ్.శ్రీను, ఆనంద్, హీరాలాల్,కోటయ్య పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పోస్టర్‌ల ఆవిష్కరణ




**నేలకొండపల్లి, జనవరి 31 ప్రభాతవార్త:**
భవన నిర్మాణ కార్మికుల సమస్యల సాధన కోసం ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన చలో కలక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యర్శి పగిడికత్తుల రామదాసు పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి నందు తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కార్మికుల సమస్యల డిమాండ్‌ల పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మంద వెంకన్న, సుప్రీం, బాబు, వెంకయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ పీఎస్‌పీడీ విధానాలపై గిరిజన రైతుల ఆవేదన

**-ఐటీసీ గుత్తేదారులతో గిరిజనులపై మానసిక ఒత్తిడి**
**-భూమి కోల్పోయిన వారికి నిబంధనల ప్రకారం న్యాయం చేయాలి**
**-గిరిజనులకు జరుగుతున్న అన్యాయంపై ఐటిడిఏ పీవో తక్షణమే స్పందించాలి**






**భద్రాచలం(ఐటిడిఏ) ప్రభాతవార్త:**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక పారిశ్రామిక ప్రాంతంలో నెలకొల్పి ఉన్న ఐటీసీ పీఎస్‌పీడీ అనుసరించే విధానాలు రోజురోజుకు వివాదాస్పదంగా మారుతున్నాయి. ఇటీవల పరిశ్రమ నిర్వహణకు అవసరమైన నదీ జలాలను తరలించడానికి ఇరవెండి గ్రామం సమీపంలో ఉన్న గోదావరి నుండి పైప్‌లైన్‌ల ద్వారా భారీస్థాయిలో అనుమతులకు మించి నీటిని తరలించడానికి ఏర్పాట్లు చేస్తుంది. ఇందులో భాగంగా ఇరవెండి గ్రామసమీపంలో ఆదివాసీల భూముల నుండి వారి అనుమతి లేకుండా కొంతమంది గుత్తేదారులతో బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ బలవంతంగా పైపు లైన్ నిర్మిస్తున్నారని ఆదివాసీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు జరిగే అన్యాయంపై ఎవరికి చెప్పుకున్న వారు ఐటీసీకి వ్యతిరేకంగా పోరాటం చేసే ప్రయత్నం చేసేదాఖలాలు కనిపించడం లేదు. గిరిజనుల పాలిట నిలబడి గిరిజన హక్కులను కాపాడాల్సిన ఐటిడిఏ పీవో తక్షణమే స్పందించి ఐటీసీ పీఎస్‌పీడీ యాజమాన్యంతో చర్చలు జరిపి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మేము కోల్పోయిన భూమికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారంతో పాటు జీవనభృతి కల్పించాలని కోరుతున్నారు. గతంలో బీపీఎల్ వారు 24 అడుగులు సర్వే చేస్తే ఇప్పుడు ఐటీసీ పీఎస్‌పీడీ వారు 50 అడుగులు ఆక్రమించే దిశగా గుత్తేదారులను అడ్డం పెట్టుకుని మాపై ఒత్తిడి తెస్తూ పైపులైన్ నిర్మాణాలకు పూనుకుంటున్నారు. యాజమాన్యం నియంత పోకడ మానుకుని పైపు లైన్ కోసం భూములు కోల్పోతున్న వారికి న్యాయం జరిగే విధంగా పీవో చర్యలు చేపట్టాలని గిరిజన సంఘాలు కోరుతున్నాయి. ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ యాజమాన్యం గుత్తేదారులు రైతులను కంపెనీలోనికి పిలిపించి మీరు భూములు ఇవ్వకపోతే గతంలో నాగినేనిప్రోలు గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసినట్లుగా స్పెషల్ బలగాల మోహరింపుతో పైప్‌లైన్ వేస్తారమని హెచ్చరిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీ రైతుల పట్ల ఐటీసీ పీఎస్‌పీడీ ఒంటెద్దు పోకడలకు వ్యతిరేకంగా పోరాడుతున్న మాకు మద్దతుగా నిలవాలని గిరిజన సంఘాలను, గిరిజన ప్రజాప్రతినిధులను, ప్రజాసంఘాలను కోరుతున్నట్లు తెలియజేశారు.



## కమనీయం.. రమణీయం.. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతా రామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహాత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## మున్సిపాలిటీని అభివృద్ధిచేస్తా

**మణుగూరు మున్సిపాలిటీలో రూ.50లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త,**
అన్ని రకాలుగా మణుగూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మున్సిపాలిటీలోని ఆదర్శనగర్, కోటకట్ట తదితర ప్రాంతాల్లో సుమారు రూ.50లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మౌళిక వసతులు మెరుగు పరచడం తోపాటు పచ్చ దనాన్ని పెంపొందించేందుకు దృఢ సంకల్పంతో పట్టణప్రగతి, హరిత హారం కార్య క్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా పట్టణాన్ని ఆహ్లాదకరంగా తయారు చేస్తానన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ఆర్.రామిరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వేముల లక్ష్మయ్య, యూసఫ్ షరీఫ్, తుంగల చంద్రకళ పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాల జారీకి చర్యలు తీసుకోవాలి

**సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం, జనవరి 31, ప్రభాతవార్త :**
పోడు భూముల పట్టాల జారీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..న.. చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఏజన్సీ ప్రాంతాల్లో పోడు భూముల సమస్యలకు పరిష్కారం లభించనుందనన్నారు. పోడు భూముల్లో సాగు చేస్తున్న వారి నుండి ధరఖాస్తులు స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేసి గ్రామసభలు తదితర పకడ్బందీగా కార్యాచరణ చేసి అర్హులైన వారికి పట్టాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పోడు భూములకు సంబంధించి జిల్లాలో 10మండలాలకు చెందిన 94గ్రామ పంచాయితీల్లోని 132 ఆవాసాల నుండి దరఖాస్తులు అందినట్లు ఆయన అన్నారు. షెడ్యూల్ తెగలకు సంబంధించి 9,507 ధరఖాస్తులు 25,515 ఎకరాల్లో హక్కు పత్రాల కొరకు రాగా, ఇతరుల నుండి 8,980 ధరఖాస్తులు 17,678 ఎకరాలు, మొత్తంగా 18,487 దరఖాస్తులు 43,193 ఎకరాల్లో హక్కు పత్రాల కొరకు వచ్చాయన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే విచారణ అనంతరం గ్రామ సభలు నిర్వహించి తీర్మానం చేపట్టి, అట్టి తీపపర్మానాలు డివిజన్ స్థాయిలో ఎసీఎల్సి పంపుట, అక్కడ ఆమోదం తదుపరి జిల్లా స్థాయిలో జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీకి సిఫారసు చేయుట జరుగుననని ఆయన అన్నారు. షెడ్యూల్ తెగలకు సంబంధించి 6,795 దరఖాస్తులు, 13,560ఎకరాలపై అదనపు ప్యాముల కొరకు 2,588ధరఖాస్తులు 2, 074,23 ఎకరాలకు గ్రామ సభ నిర్ణయాలు పూర్తిఅయ్యాయన్నారు. డివిజన్ స్థాయి కమిటీచే 3,249 దరఖాస్తులకు గాను 4,232,15ఎకరాలకు సిఫారసు అయినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో డివిజన్ స్థాయి కమిటీచే సిఫారసు అయిన ధరఖాస్తులపై చర్చించి, సభ్యుల అభిప్రాయాలను నమోదు చేశారు. అభ్యంతరాలుంటే పరిశీలించి, ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూలంకుషంగా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రూ మాట్లాడుతూ... ఎస్టీఎల్సీచే సిపారసు చేయబడిన ధరఖాస్తులకు సంబంధించి జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీలో చర్చించినట్లు తెలిపారు. డివిజన్ స్థాయి కమిటీచే కల్లూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 22ఆవాసాల నుండి 684ధరఖాస్తులకు సంబంధించి 693,48ఎకరాలు, ఖమ్మం డివిజన్ పరిధిలో 83ఆవాసాల నుండి 3,249 ధరఖాస్తులను సంబంధించి 4,232,15ఎకరాల్లో హక్కు పత్రాలకు సిపారసు అయినట్లు తెలిపారు. మిగులు ఆవాసాలకు సంబంధించి డివిజన్ స్థాయి కమిటీ సమావేశాలు చేపట్టి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాల జారీకి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, జిల్లా అటవి అధికారి సిద్దార్ద్ విక్రమ్‌సింగ్, ఆర్డీవో లు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణనాయక్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డు శ్రీనివాసులు, అటవీ అభివృద్ధి అధికారులు ప్రకాష్‌రావు, మంజుల, ఎఫ్ఆర్వో రాధిక, రఘునాధపాలెం, సింగరేణి, ఏన్కూరు, జడ్పీటీసీలు మాలోతు ప్రియాంక, వాంకుడోత్ జగన్, బానోతు బుజ్జి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు

**కొత్తగూడెం, జనవరి 31 - ప్రభాతవార్త:**



ఆయిల్‌ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. మంగళవారం ఐడీవోసీలోని తన ఛాంబర్‌లో ఆయిల్‌పామ్ పంట సాగుపై ఉద్యాన, వనయవసాయ, ఆయిల్‌ఫామ్, బిందుసేద్య అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 16,860 ఎకరాల్లో పామాయిల్ మొకనకలు నాటాలని లక్ష్యం కేటాయించగా ఇప్పటి వరకు 12 వేల ఎకరాల్లో నాటారని అన్నారు. మార్చి 15 వరకు పూర్తి చేయాలని చెప్పారు. ఆయిల్‌ఫామ్ దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి చేరాలన్న ప్రభుత్వ లక్షయం మేరకు జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగును పెదనద ఎత్తున సాగు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన అధికారి మరియన్న, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన, వ్యవసాయ అధికారులు, ఆయిల్‌ఫెడ్ డివిజనల్ అధికారి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

